నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం డిసెంబర్ 14, 2024



మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

జీపీ కార్మికుల బకాయిలను చెల్లించాలి

ఈ నెల 17న చలో హైదరాబాద్

నవతెలంగాణ- నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానంతో విడదీసి పెట్టి చాకిరి చేస్తున్న జీవోను తక్షణం రద్దు చేసి పెండింగ్ బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు, రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని జిల్లాలో పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి వేతనాల బకాయిపై అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 40ఏండ్లుగా పని చేస్తున్నప్పటికీ పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈదునూరి సాయిలు, మేర్గు మదర్, సింగారపు యాకయ్య, బస్కే శ్రీను, కనకం కృష్ణ, సింగం ఉపేంద్ర, సింగం హైమా, జన్ను సూరమ్మ కర్ణాకర్, స్వామి, హరీష్ ప్రవీణ్ పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో గౌడ కులస్తులు సత్తా చాటాలి

మోకుదెబ్బ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు తమ సత్తా చాటాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతల రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వర ఆలయ ఆవరణంలో మోకుదెబ్బ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మండల మోకు దెబ్బ నూతన కమిటీ ఎన్నిక

మోకు దెబ్బ మండల కమిటీ అధ్యక్షుడిగా మేడిపల్లి రాజుగౌడ్, గౌరవ అధ్యక్షునిగా కోటగిరి నారాయణగౌడ్, ఉపాధ్యక్షులుగా పెరుమండ్ల శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా ముత్యాల కుమార్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మజ్జిగ రవిగౌడ్, కార్యవర్గ సభ్యులుగా నాగపురి సాగర్‌గౌడ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేడిపల్లి రాజుగౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రామగౌడ్, నాతి రాజేంద్రప్రసాద్‌గౌడ్, సట్ల రమేష్‌గౌడ్, మేడిపల్లి ఐలయ్యగౌడ్, చుక్క సాంబయ్యగౌడ్ తడుక భీంగౌడ్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మూడెత్తులతండా, మాల్య తండా, గుగులోతు తండా, తూర్పు తండా, భట్టుతండా, చింత నెక్కొండ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను స్థానిక ఎంపిడిఓ మాలోత్ శంకర్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ జరిగేలా చూడాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజు, యాకూబ్ నాయక్, అరుణ, యాకయ్య, చైతన్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లు హమాలీ కూలిరేట్లు పెంచాలి

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నోటీసు

నవతెలంగాణ-నర్సంపేట

రైస్‌మిల్లు హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలని బీఆర్టీయు, ఏఐటీయూసీ కార్మిక సంఘాల అనుబంధ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైస్‌మిల్ యాజమాన్య యూనియన్ అధ్యక్షులు గంధం నరేందర్, కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌యు హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటీయుసీ జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రతి రెండేండ్లకోమారు రేట్లు పెరగాలని చేసుకొన్న ఒప్పందం ప్రకారం ఈ నెల 21తో ముగుస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై లేబర్ అధికారులు చొరవ చూపాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెబోయిన కొమరయ్య, రాములు, ప్రసాద్, ఎడ్ల నాగులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : రైస్‌మిల్లులో పని చేసే హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని బీఆర్‌టీయు, ఏఐటీయూసీ కార్మిక సంఘాల అనుబంధ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైస్‌మిల్ యజమాన్య యూనియన్ అధ్యక్షుడు గంధం నరేంద్రకు వినతిపత్రం అందించారు. హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ప్రతి రెండేండ్లకోసారి రేట్లు పెరగాలని, ఈ ఒప్పందంలో భాగంగా డిసెంబర్ 21తో ఒప్పందం ముగుస్తుందని అన్నారు. రోజురోజుకు పెరిగిన తెరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచేలా లేబర్ అధికారులు చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ కూలీలు గుండపైన కొమురయ్య, గండ్ల రాములు, బొల్లం ప్రసాద్, ఎడ్ల నాగులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ


నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న తల్లి సంవత్సరీకం సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వరావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఇల్లంద శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం చైర్మన్ మైదం బుచ్చిమల్లు, ఐనవోలు దేవస్థానం మాజీ చైర్మన్ సట్ల కుమారస్వామి, ఇల్లంద దేవస్థానం డైరెక్టర్ గుంటి కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మొహమ్మద్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సమ్మయ్య, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట యాకయ్య, తాటికాల రాములు, దుప్పేల్లి ఏలియా, సమ్మట కుమారస్వామి, గుజ్జ రవీందర్‌రెడ్డి, ఎద్దు రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించిన సిపిఐ (ఎం)

భూపోరాటాలతో మమేకం..
నేడు సిపిఐ (ఎం) ప్రదర్శన, బహిరంగసభ
తమ్మినేని వీరభద్రం రాక



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గత మూడేళ్లుగా సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లాలో నిరుపేదలకు నీడ కల్పించడానికి చేసిన పోరాటాలు అత్యంత ప్రభావశీలంగా మారాయి. హన్మకొండ జిల్లాలో మతోన్మాద చర్యలను నిరసిస్తూ పార్టీ అనేక కార్యక్రమాలను నిర్వహించింది. మతోన్మాద విధానాలను అవలంభించే బిజెపిని నిలవరించడమే లక్ష్యంగా పార్టీ పలు పోరాటాలను చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీల అమలుకు పార్టీ ఆందోళనలు చేస్తుంది. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం దృష్టి సారించింది. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వ రంగంలో బలోపేతం చేయడానికి పార్టీ పోరాటాలను ఉధృతం చేసింది. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి, కార్మికుల, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేయడమే కాకుండా జీవోలు జారీ చేయడం కాదు.. నిధులు కేటాయించాలనే డిమాండ్‌తో రానున్న కాలంలో పోరాటాలకు సిపిఐ (ఎం) సన్నద్ధమవుతుంది. రాబోయే మూడేళ్లలో జిల్లా సమగ్రాభివృద్ధిపై చేయాల్సిన పోరాటాలపై ఈ మహాసభల్లో పార్టీ శ్రేణులు చర్చించనున్నాయి. ఈనెల 14, 15 తేదీలలో సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లా రెండవ మహాసభలు హసన్‌పర్తి మండల కేంద్రంలో సీతారాం ఏచూరి ప్రాంగణం (మహా లక్ష్మి బాంకెట్ హాలు)లో మధ్యాహ్నం ప్రారంభం కానున్నాయి.

భూపోరాటాలతోనే మున్ముందుకు..

జిల్లాలో సిపిఐ (ఎం) గత మూడేళ్లుగా భూపోరాటాలతోనే ముమ్ముందుకు సాగింది. జిల్లాలో 9 కేంద్రాల్లో నిరుపేదలను సమీకరించి నగరంలో అద్దెలు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్న వారితో భూ పోరా టానికి శ్రీకారం చుట్టింది. హన్మకొండ మండ లంలో గోపాల్ పురంలో 1,200 గుడిసెలు, కోట చెరువులో 800 గుడిసెలు, పిఎఫ్ ఆఫీసు వద్ద 350, దీన్‌దయాళ్‌నగర్‌లో 300, పెగడపల్లిలో 600, హసన్‌పర్తి చేపల కేంద్రం వద్ద 700, ధర్మసాగర్ మండలం ముప్పారంలో 200, కాజీపేట మండలం న్యూశాయంపేట కందిబండలో 200 గుడిసెలను భూపోరాటంలో భాగంగా వేసుకోవడం జరిగింది.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళన

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని 2022లో అఖిలపక్షం నేతృత్వంలో సిపిఐ (ఎం) రైల్వే భవన్ ముందు ఆందోళనకు దిగింది. ఈ పోరాటాల నేపథ్యంలోనే వ్యాగన్ పిఓహెచ్ షెడ్‌ను కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసింది. కాజీపేట నుండి క్రూ తరలింపు విషయంలోనూ సిపిఐ (ఎం) ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది.

ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా పోరాటం

ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా సిపిఐ (ఎం) జిల్లా కమిటీ రైతుల పక్షాన ఆందోళ 'సకు దిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసింది. 'కుడా' ఆధ్వర్యంలో జరిగిన ల్యాండ్ పూలింగ్‌ను గత బిఆం ఎస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. 2021లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని 50 మంది పార్టీ కార్యకర్తలు మోటర్ సైకిళ్ల యాత్రను నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.

డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి

కాజీపేట మండలం న్యూశాయంపేటలో 42 మంది దళిత రైతుల నుండి భూమిని రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మా ణానికి తీసుకున్నారు. ఆ దళిత రైతులకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఐ (ఎం) పోరాటం చేసింది. హన్మకొండ అంబేద్కర్‌నగర్‌లో పేదల గుడిసెల స్థానంలో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి నేటికీ లబ్దిదారులకు పంపిణీ చేయలేదు. తొలి ప్రాధాన్యతా క్రమంలో ఈ భూమిలో గుడిసెలు కోల్పో యిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని పార్టీ డిమాండ్ చేసింది.

నిరంతర పోరాటాలు

హన్మకొండ నగరంలోని 35 డివిజన్‌లలో 46 దళాలతో 428 మంది కార్యకర్తలు ఇంటింటి సర్వేను నిర్వహించి సమస్యలను పార్టీ అధ్యయనం చేసింది. 34 ప్రధాన సమస్యలను గుర్తించి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారీ ఆందోళన నిర్వహించింది. అంగన్‌వాడీలు, ఆశాలువ, మధ్యాహ్న భోజన కార్మికులు, పశు మిత్రలు, ఆర్పీల సమస్యలపై పార్టీ సిఐటియు నిత్యం పోరాటాలు, ఆందోళనలు చేస్తూ సమస్యల పరిష్కారినికి కృషి చేసింది. అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు ఉద్యమించింది. కాకతీయ విశ్వవిద్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో సిఐటియులో చేరడంతో సిఐటియు బలోపేతమైంది.

నిర్బంధాలను ఎదుర్కొని..

భూపోరాటాలలో భాగంగా 9 కేంద్రాల్లోనూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నిర్బంధంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎల్కతుర్తి మండలకేంద్రంలో భూపోరాటం ఒక దశ దాటి ఇండ్లను నిర్మించుకొని గృహ ప్రవేశం చేయడం జరిగింది. 9 కేంద్రాల్లో 8 వేల మంది నిరుపేదలు ఈ పోరాటంలో పాల్గొన్నారు. నిర్బంధం నేపథ్యంలో 28 మందిపై కేసులు పెట్టారు. ముగ్గురిని బైండోవర్ చేశారు. 5 సార్లు నిరుపేదల గుడిసెలను కూల్చి వేశారు. రెండుసార్లు గుడిసెలను దగ్ధం చేశారు. కాజీపేట మండలంలోని ఎంఎస్ నగర్‌లో ఇండ్లను కూల్చి వేశారు. 21 రోజుల పాటు ఇండ్లను కూల్చివేయడానికి నిరసనగా 21 రోజులపాటు రిలే నిరాహారదీక్షలు చేసి ఆ ఇండ్లను దక్కించుకోవడంలో విజయం సాధించారు. 2023 జూన్‌లో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావులు వరంగల్‌కు వస్తుండగా మార్గమధ్యంలోనే రాయపర్తి పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. ఈ క్రమంలో పార్టీ కలెక్టరేట్ దిగ్బంధానికి పిలుపునివ్వగా, సుమారు 6 వేల మందితో ముట్టడిని నిర్వహించారు. గుడిసెవాసులకు పట్టాలివ్వాలని, కరెంటు మీటర్లు మంజూరు చేయాలని తహశిల్దార్లు, కలెక్టరేట్‌ల వద్ద పార్టీ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది.

నేడు ప్రదర్శన, భారీ బహిరంగసభ

సిపిఐ(ఎం) హన్మకొండ జిల్లా మహాసభల్లో భాగంగా శనివారం ఉదయం 11.00 గంటలకు హసన్‌పర్తి బస్టాండ్ నుండి శుభమస్తు గార్డెన్ వరకు ప్రదర్శన జరుగనుంది. అనంతరం మధ్యాహ్నం 12.00 గంటలకు బహిరంగసభను నిర్వహించనున్నారు. ఈ సభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావులు పాల్గొననున్నారు.

విజయవంతం చేయాలి

సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లా రెండో మహాసభల సందర్భంగా శనివారం నిర్వ హించ నున్న భారీ ప్రదర్శన, బహిరంగసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పార్టీ శ్రేణులను, ప్రజలను కోరారు. గత మూడేళ్లలో చేసిన పోరాటాలు, వచ్చిన అనుభవాలపై కూలంకుషంగా చర్చించి, హన్మకొండ జిల్లా సమగ్రాభివృద్ధికి రాబోయే మూడేళ్లలో చేయాల్సిన పోరాటాలపై మహాసభలు తీర్మానాలు చేయనున్నాయి.

బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎం), హన్మకొండ

అవినీతి కుంభకోణంలో 30మందిపై క్రిమినల్ కేసు

మహిళా సమాఖ్య భూ కొను 'గోల్‌మాల్'





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లా చాకలి అయిలమ్మ మహిళా సమాఖ్య నియమనిబంధనలకు తిలోదకాలిచ్చి భూ కొనుగోలుకు సంబంధించి జరిగిన అవినీతి కుంభ కోణంలో 30మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ షేక్‌బాషా ఆదేశాల మేరకు డీఆర్‌డీవో వసంత జనగామ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ భూ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జి సుధ, కార్యదర్శి ఎస్ సరస్వతి, కోశాధికారి పి చైతన్య, డీపీఎం దాసరి సమ్మక్క, అడిషనల్ డీఆర్‌డీఓ బోనగిరి శ్రీనివాస్‌తో పాటు 30మందిపై కేసు నమోదైంది. నెల రోజుల క్రితం ఈ భూ కుంభకోణం విషయం 'నవతెలంగాణ' ప్రత్యేక కథనాన్ని ప్రచురించి వెలుగులోకి తెచ్చింది. తొలుత డీఆర్‌డీవో అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్ నవతెలంగాణ ప్రచురించిన వరుస కథనాలతో ఎట్టకేలకు స్పందించి 30మందిపై కేసు నమోదు చేయాలని డీఆర్‌డీవో వసంతను ఆదేశించారు.ఈ మేరకు డీఆర్‌డీవో వసంత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అవినీతి కుంభకోణంలో జిల్లా సమాఖ్య కార్యవర్గ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా తక్కువ ధర ఉన్న భూమిని ఎక్కువ ధరకు చూపించి నిధులను తమ కుటుంబ సభ్యులకు రిజిస్ట్రేషన్ల ద్వారా బదలాయించారు. ఈ అక్రమాలపై నవతెలంగాణ బహిర్గతం చేసిన కథనాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కలెక్టర్ ఇచ్చిన తాజా ఆదేశాలతో అక్రమార్కులపై కేసు నమోదు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించడమే లక్ష్యం
ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్

ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై జిల్లా సమీక్ష సమావేశం అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 325గ్రామ పంచాయతీలు 68డివిజన్లు ఉన్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇప్పటి వరకు 3000దరఖాస్తులను పరిశీలించి సర్వే చేశారని తెలిపారు. ప్రతిరోజూ ఒక్కరు 25ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తారని తెలిపారు. ఒక్కరికి 500అప్లికేషన్లు సర్వే చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 467సర్వేయర్లకు సర్వే చేసేందుకు శిక్షణ ఇప్పించామని, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి మండలంలో హెల్ప్‌డెస్కును ఏర్పాటు చేశామని తెలిపారు. సందేహాలు ఉంటే హెల్ప్ డెస్కులను సందర్శించాలని సూచించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డిలు మాట్లాడుతూ ఐదు దఫాలుగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అందులో మొదటగా ఇళ్లు లేని నిరుపేదలకు, వితంతవులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం సిద్దిపేట సిరిసిల్లలో కొన్ని డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇచ్చారు. కానీ రాష్ట్రం మొత్తంలో డబుల్ బెడ్ రూమ్ ఎవరికి అందజేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు సర్వే చేయడానికి వచ్చిన అధికారులకు సహకరించాలని అన్నారు.



ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకే : మేయర్

ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల కార్యక్రమానికి వెళ్లి సర్వే చేస్తారని అన్నారు. బల్దియ వ్యాప్తంగా 66డివిజన్లలో 68 మంది వార్డు ఆఫీసర్లను సర్వే చేసేందుకు పంపిస్తున్నామని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వీడియో కాల్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్నారు.



రైతు కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని శుక్రవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పైడిపల్లి సమీపంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రానికి వచ్చిన కోదండరెడ్డికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, బుద్దె పెద్దన్న, కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండలాధ్యక్షుడు జన్ను సుధాకర్, సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి రామ్, తదితరులు పూలే బోకే అందించి, శాలువాతో సత్కరించారు.



మున్సిపల్ కార్మికులకు స్వెటర్స్,రేయిన్ కోట్స్ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ కార్మికులకు శుక్రవారం తూర్పు కోటలో 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ స్వెటర్స్, రేయిన్‌కోట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ నిత్య ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే పారిశుధ్య కార్మికులకు చలికాలం, వర్షాకాలంలో రక్షణ కల్పించేందుకు స్వెటర్స్, రేయిన్ కోట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని దూడయ్య, బెడద వీరన్న, సంగారబోయిన చందర్, బోలుగొడ్డు శ్రీనివాస్, కేశవరాజు, కరుణాకర్, శ్రీనివాస్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పర్వతగిరి, వడ్లకొండ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు వున్నందున పర్వతగిరి, దౌలత్‌నగర్, సికేతండా, ఏబితండా, ఇస్లావతండా, ముంజాలకుంట తండా గ్రామ పంచాయతీలకు ఉదయం 9గంటల నుండి 1గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పర్వతగిరి ఏడీఈ తిరుపతినాయక్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించగలరని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నడికూడ



పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి పిలుపునిచ్చారు. పరకాలఅమరదామంలో సీపీఐ(ఎం) మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఈనెల 14, 15వ, తేదీల్లో హసన్‌పర్తిలో జరగనున్న మహాసభల్లో జిల్లాలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు పేదలు మహిళలు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జిల్లా సమగ్ర అభివద్ధి కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు కోసం జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, ఓర్సు చిరంజీవి, మాటూరు సతీష్, బి.నిఖిల్ లు పాల్గొన్నారు.

కాజీపేటలో గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట భవానిసినిమా థేయేటర్ సమీపంలో అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న ఉన్నవ్యక్తిని పెట్రోలింగ్ పోలీసులు విచారించి తనిఖీ చేసి 900 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఎస్.శివకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9గంటలకు సినిమా థియేటర్ సమీపంలో గంజాయి విక్రయించడానికి వచ్చిన మచిలీపట్నంకు చెందిన కృష్ణమోహన్ అనే వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులు వ్యాపార చతురత కలిగి ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు వ్యాపార చతురత కలిగిఉండాలని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.శుక్రవారం వరంగల్ కిట్స్ కళాశాలలోని సెమినార్ హాల్ లో 'కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్- క్లాస్ రూమ్ టు కార్పొరేట్' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించేతత్వం ఉన్నవారు, నిరంతర పోరాట పటిమ, సాధన, డిజిటల్ ఆలోచనలతో కూడిన మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం, వ్యాపార చతురతతో విద్యార్థులను రేపటి గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్‌లుగా తీర్చిదిద్దబడాలని చూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వేముగంటిరమేష్, డాక్టర్ పి.సురేందర్, ప్రొఫెసర్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, డాక్టర్ జి.రత్నాకర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ ఎస్.సారిక, కె.శశాంక్, డాక్టర్ కె.జైపాల్, టి.త్రివేణిలు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి రీడింగ్ ప్యాడ్స్ అందజేత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జిల్లా గ్రంథాలయ సంస్థ శుక్రవారం హనుమకొండలో గ్రంథపాఠకుల సౌకర్యార్థం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన మహమ్మద్ అజీజ్ ఖాన్ పాఠకులకు 100 రీడింగ్ ప్యాడ్స్ అందించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బిన్నీ లక్ష్మణ్, ఒలంపిక్ నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కందులసృజన్‌కాంత్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, టైపిస్ట్ కుమారుస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుల ఆర్థిక చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో కొత్తూరు వీధికి చెందిన మహమ్మద్ జావేద్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మధ్య వారి తల్లికి క్యాన్సర్ వ్యాధిన పడటంతో కుటుంబ పోషణ భారం అధికమై ఖర్చులు పెరిగి కిస్తీలు కట్టక పోవడంతో ఆటోను ఫైనాన్స్ వారు తీసుకెళ్లారు .దీంతో చలించిన 1985 ఎస్ఎస్‌సీ ఏ బ్యాచ్ మర్కజి స్నేహితులు అందరూ కలిసి స్నేహితుడి కోసం సహాయం చేసి ఆటోకిస్తీలుకట్టి వారి ఆటోనువిడిపించి వారి అమ్మగారికి మందులు ఇప్పించి నగదు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో గోకారపు శ్యామ్, బింగి సురేష్, రాంబాబు, శ్రీనివాస్,మధు, అజిత్‌లు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తిసాగుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-దామెర

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహాయంతో అధిక సాంద్రత పత్తి సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దామెర మండలంలో నీ రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగుచేయడం వలన కూలీల ఖర్చు మరియు పంటకాలంతగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాకేష్, ఏఈఓలు అరుణ్, రామకృష్ణ,రాజిరెడ్డి, నాగరాజు, హర్షరెడ్డి, సాయిచంద్, సుసత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన సాహు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రానికి చెందిన శనిగరపు సాహు యూత్‌కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర బీసీ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం శనిగరపు సాహు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ ప్రజలకు ప్రజా పరిపాలన అందించిందని అన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇల్లు లేని నిరుపేదలందరికీ రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిన హామీని నెరవేర్చలేదని, అర్హులైన వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు అమరేందర్ అధ్యక్షతన శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాసి అబ్రహం తో పాటు రమేష్ పాల్గొని దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ దీక్షల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, మండల ప్రధాన కార్యదర్శి మధు, చిరంజీవి, రామ్ చరణ్, సదానందం పాల్గొన్నారు.

జమిలి ప్రజాస్వామ్య సమాఖ్య విధానానికి గొడ్డలి పెట్టు

నవతెలంగాణ-ధర్మసాగర్

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య సమాఖ్య విధానానికి గొడ్డలిపెట్టు అని సీపీఐ జిల్లా కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం బట్టు మల్లయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా బిక్షపతి విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కమిషన్ ద్వారా జమిలి ఎన్నికల విధానం తీసుకువచ్చి ఒకే ఎన్నిక ఒకే దేశం అనే నినాదంతో ఈ దేశంలో భిన్న సంస్కృతులు విభిన్న ప్రాంతాలు విభిన్న సంస్కృతులు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం గల దేశం పలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు కొనసాగడం జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల నిర్వహిస్తామని చెప్పడం ప్రజాస్వామ్యానికి భారత సమాఖ్య విధానానికి గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యానించారు.ఈనెల 27న హనుమకొండలో వేలాది మందితో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని కార్యకర్తలు నాయకులు కదిలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి, మాలోత్ శంకర్ నాయక్,మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, కొట్టే ప్రభాకర్,డిహెచ్‌పిఎస్ ధర్మసాగర్ మండలకార్యదర్శి రాజారపు రత్నం, చిలకబాబు,గోకల రాజయ్య,వెంకటయ్య, రత్తమ్మ,కొమురయ్య, దేవన్న పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాఅదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలు క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవపాస్టర్లు, తహసీల్దార్లు, అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మురళీధర్‌రెడ్డి, పాస్టర్ ఐజాక్, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్‌లు, పాస్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వేలో పారదర్శకత పాటించాలి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

- **పెంబర్తిలో ఇందిరమ్మ సర్వేను పరిశీలించిన కలెక్టర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేలో అధికారులు పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబర్తిలో సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వంత ఇంటిస్థలం ఉండి, ఇల్లులేకుండా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరు ఉంటుందన్నారు. ఇంటిస్థలం లేని వారికి రెండవ దశలో మంజూరవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ కట్ల కరుణాకర్‌రెడ్డి, హౌజింగ్ ఈఈ రాజేందర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు చైర్మన్, ప్రత్యేక అధికారి నాగవల్లి, శ్రీనివాస్, కమిటి సభ్యులు జోరుక పూల, తాళ్లపెల్లి రమాదేవి, రమేష్, గోపాల్, కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్, పంచాయతీ కార్యదర్శి హేమలత, చాతల్ల సదానందంలు పాల్గొన్నారు.

దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్న ప్రభుత్వాలు

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-నయీంనగర్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటు న్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పేరుతో అన్నదమ్ము లాంటి మాల, మాదిగల మధ్య విభజనలు సష్టించారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కేవీపీఎస్ ఫ్రాక్షన్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సంపత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయిన ఈ కులాల సుడిగుండంలో మా కులం వాడని ఒకరు, మా కులం వాడని ఒకరు కొట్టుకుంటుంటే అగ్రకుల మనువాద ఫాసిస్టు పాలకులు సంబరపడిపోతున్నారని, కేవీపీఎస్ నాయకులు కార్యకర్తలు విభజించే రాజకీయాల జోలికి వెళ్లకుండా దళిత వర్గాన్ని ఐక్యంగా ఉంచేందుకు ప్రయత్నించాలన్నారు.

ప్రతీనెల 30న పౌర హక్కుల దినం పాటించి కుల మతాలకతీతంగా చైతన్య పరుస్తూ సమ సమాజం దిశగా ఈ సమాజాన్ని జాగతం చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మాత సంస్థ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్ని వర్గాలకు హక్కులను లేకుండా చేసే ఈ మనుధర్మాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుట కొరకు కేవీపీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కులాంతర వివాహాల వేదిక జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



- **కాజీపేట మండల కార్యదర్శి సాంబయ్య పిలుపు**

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 14,15 తేదీల్లో హసన్‌పర్తి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్‌లో నిర్వహించనున్న 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం దర్గా కాజీపేటలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం తొట్టె మల్లేశం అధ్యక్షతన నిర్వహించగా సాంబయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా పోరాటాల ఉద్యమ రథసారథి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, తదితర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, రైతులు పండించిన వరికి గిట్టుబాటు ధర కల్పించి, బోనస్ ఇవ్వాలని, కాజీపేట మండలాన్ని సమగ్రంగా అభివద్ధి చేయాలని ఈ మహాసభల నుండి ప్రణాళిక రూపొందించుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సంటి రవి, మదన్ తదితరులు పాల్గొన్నారు.

బంధం చెట్టను శుభ్రం చేసిన మున్సిపల్ అధికారులు

- **నవతెలంగాణ కథనానికి స్పందన**

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నవతెలంగాణ తెలుగు దినపత్రికలో ఈనెల 12న హనుమకొండ జిల్లా పేపర్‌లో వచ్చిన 'వ్యర్థాలతో అస్తవ్యస్తంగా దర్గా బంధంచెరువు కట్ట' కథ నంపై యుద్ధ ప్రాతిపదికన స్పందించి మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లు దిద్దుబాటు చర్యలు చేపట్టినందుకు స్థానిక ప్రజలు పి.సాంబయ్య అటు మున్సిపల్ అధికా రులకు స్థానిక కార్పొరేటర్లకు 'నవ తెలంగాణ' పత్రికకు అభినందనలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లపై సర్వే

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం ఎంపీడీవో ఫణీచంద్ర సందర్శించి పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామస్తులు దరఖాస్తు చేసుకోగా, 1869 మంది ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఆధారంగా పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ఇంటింటికి వెళ్లి ఇల్లు ఉందా, అద్దె ఇంట్లో ఉంటున్నారా, ఖాళీ స్థలం ఉందా అని ఫోటో క్యాప్చరింగ్ చేస్తూ ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. పూర్తి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ ను ఎంపీడీవో ఆదేశించారు.

15న ఐక్య క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

15 వరంగల్ మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలను ఫాతిమానగర్ లోని అంతోని కళా పుణ్యక్షేత్రంలో సాయంత్రం నిర్వహిస్తున్నట్లు బిషప్ డానియల్, బిషప్ మార్కండేయ, ఫాదర్ టి.జోసెఫ్, ఫాదర్ మర్రెడ్డి, ఫాదర్ సురేందర్, ఫాదర్ సురేష్, ఫాదర్ జి.అనుకిరణ్, పాస్టర్ బి.జోష్వా, పాస్టర్ క్రిస్టఫర్, సిబి రవికిరణ్‌లు తెలిపారు. కాజీపేటలోని మీడియాపాయింట్ లో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ వేడుకలకు ట్రెసిటీస్ క్రైస్తవ సంఘాల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి వచ్చి దేవుని ఆశీస్సులు పొందాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికులకు సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి

భవన నిర్మాణ కార్మికులకు సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిసిఎల్ కు వినతి పత్రాన్ని అందించారు. హనుమకొండ కలెక్టరేట్ లో గల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఏఎల్ఓ చాణిక్య, రాజ్యలక్ష్మికి అందజేశారు. అనంతరం ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పులసారంగపాణి, జక్కు రాజుగౌడ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కు ప్రభుత్వం అభివృద్ధి కాంట్రాక్ట్ పనులన్నీ స్థానికులకే కేటాయించాలని, సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ ఆలోచన మానుకోవాలని, ప్రతి కార్మికునికి లేబర్ కార్డులు ఫ్రీగా ప్రభుత్వ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్, బొర్ర స్వరూప, మేకల కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి


నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజలకు మౌలిక వసతులు ప్రభుత్వమే కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు పోల రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డీఎస్‌పీ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ 2 రోజుల రిలే నిరాహారదీక్షలు భాగంగా రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కనీసం విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు అనే ముఖ్యమైన ఐదు అంశాలను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోల రమేష్ గౌడ్, గంధమాల సాంబరాజు , రావుల వేణు మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రంజిత్ లు పూల మాలలాలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొట్టే ఏషోబు, మాదాసి కుమాస్వామి, కొట్టే ప్రవీణ్ కుమార్, కొట్టే బిక్షపతి, ఎడ్ల రాజు మహారాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నయీంనగర్



ఈనెల 19న ఛలో హైదరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికు లకు 26వేల కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇందిరా పార్కు వద్ద జ రుగు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్మికులతో 51,52 మున్సిపల్ డివిజన్లో సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీఐయూ మునిసిపల్ యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు బరపట్ల మహేష్, టీ.ఉప్పలయ్య, జవాన్‌కుమారు, కవిత, కార్మికులు పాల్గొ న్నారు, 51,52 వ మున్సిపల్ డివిజన్లో జవాన్లు కార్మికులు పాల్గొన్నారు.

20వేల గుట్కా ప్యాకెట్లు పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారన్న పక్క సమాచారం మేరకు శాయంపేట గ్రామంలోని శ్రీ సాయి కిరాణంలో శుక్రవారం పోలీసులు దాడులు చేయగా 20 వేల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లు లభ్యమైనట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. వాటిని పంచుల సమక్షంలో సీజ్ చేసి షాపు యజమాని వెంకటేశ్వర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని శాయంపేట, కొప్పుల, గట్లకానిపర్తి గ్రామాలలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్ పీడీసీఎల్ ఏఈ చందు లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ లో భాగంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పరకాల ఏసీపీ సతీష్‌బాబు

కోగిలవాయి గొర్రెల దొంగల అరెస్ట్

నవతెలంగాణ-దామెర



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని పరకాల ఏసీపీ సతీష్‌బాబు అన్నారు. దామెర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మండలంలోని కొగిలివాయిలో గొర్రెల దొంగతనం కేసులో రేగొండ మండలంలోని నిజాంపల్లికి బమ్మ తిరుపతి, గోవిందరావుపేట మండలంలోని చల్వాయికి చెందిన అన్నిమల్ల భరత్, కొత్తపేట వరంగల్‌కు చెందిన వంగూరి మధు అనే ముగ్గురు దొంగలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జల్సాలకు అలవాటుపడిన నిందితులైన ముగ్గురు స్నేహితులు వికాస్ అనే వ్యక్తితో ఉన్న పరిచయంతో కారును అద్దెకు తీసుకుని కోగిలవాయి గ్రామంలో గొర్రెల దొంగతనానికి వచ్చినప్పుడు గొర్రెల అలజడిని గమనించిన గ్రామవాసి జంగిలి రవి చూసి వికాస్ ను గట్టిగా పట్టుకోగా వికాస్ రాయితో కొట్టి కారు, సెల్ ఫోన్ వదిలి పారిపోగా దామెర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కాగా శుక్రవారం తిరుపతి, భరత్, మధులు వదిలి వెళ్లిన కారును తీసుకు వెళ్లేందుకురాగా గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి విచారించగా రూ.4.98 లక్షల విలువైన 63 గొర్రెలను మేకలను ఆపరించి అమ్ముకున్నట్లు తెలిపారు. శుక్రవారం నిందితుల నుండి రూ.3 లక్షల నగదు, 4 సెల్ ఫోన్లు, కారును సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. కొత్తకొండ వికాస్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్, ఎస్సై కొంక అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హసన్‌పర్తి / కమలాపూరం



నేడు హసన్‌పర్తి మండల కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) పార్టీ హనుమకొండ జిల్లా బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు శుక్రవారం పిలుపునిచ్చారు. హసన్‌పర్తి, కమలాపూర్ మండలాల్లో వేరువేరుగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటలకు హసన్ పర్తి బస్టాండ్ కూడలి వద్దనుండి శుభమస్తు గార్డెన్స్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య లు హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని సీపీఎం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజవంతం చేయాలని రాములు కోరారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

తమ కూతురు ప్రేమ వివాహానికి సహకరించాడనే అనుమానంతో ఇంటిపై దాడిచేసి చంపుతామని బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జే.పరమేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అక్కంపేటకు చెందిన ఎరుకల కుమార్ కుమార్తె ప్రియాంకను కొత్తగూడ మండలంలోని ఐదాలపల్లి గ్రామానికి చెందిన ముష్కె నితీష్ రెండు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ పేమ వివాహానికి సహకరించాడని భావిస్తూ అక్కంపేటకు చెందిన పెండ్లి పవన్ కారణమని కుమార్, ఆయన సతీమణి కవితలు శుక్రవారం ఆయన ఇంటిపై దాడి చేసి చంపుతామని హెచ్చరించారు. బాధితుడి తల్లి పెండ్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా విక్రయిస్తున్న మహిళా అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు

అక్రమంగా గుడుంబాను విక్రయిస్తున్న మండల కేంద్రానికి చెందిన మహిళను అరెస్టు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రా నికి చెందిన సమతల శశిరేఖ అక్రమంగా గుడుంబా విక్రయిస్తుందన్న సమాచారం మేరకు శుక్రవారం ఎస్సై సిబ్బందితో ఇంట్లో సోదా చేయగా 8 ప్యాకెట్లలో 16 లీటర్ల గుడుంబా లభించడంతోఅరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

బెల్టుషాపులను మూసివేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-శాయంపేట



గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, మద్యాన్ని అధిక రేట్లకు అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధికధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారన్నారు. అనేకసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా మద్యం షాపులపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ ఖలీల్, అభివర్ధన్, మహేందర్, విక్రమ్, విజయ్, అజయ్, సౌమిత్ పాల్గొన్నారు.

టీఎన్జీవిఏ జిల్లా అధ్యక్షునిగా గంధం లక్ష్మణ్

నవతెలంగాణ-దామెర

తెలంగాణ నాన్ గెజిటెడ్ పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా దామెర పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న గంధం లక్ష్మణ్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షునిగా నియమించిన టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజేందర్, బైరి సోమన్న పశువర్ధక శాఖ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బింగి సురేష్ లకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అజీమ్ పాషా, కె రమేష్, డి రమేష్, వినయ్, రాకేష్, మంజుల, కల్పనలుపాల్గొన్నారు.

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల నిర్మించాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటి సర్వే శుక్రవారం మండలంలోని హౌజుబుజుర్గులో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జీపి కార్యదర్శి అరుణ, ఎఫ్ ఎ చిన్ని ,కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజు సీనియర్ నాయకులు బి. సురేష్ , షేక్ మౌలా, ఎస్డి కరీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లికి చెందిన కిన్నెర నర్సయ్య ఇటీవల మతి చెందగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం పరామర్శించారు. నాగుర్ల వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేత నాలు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుగుణ హాజరై మాట్లా డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల జీలం ఇస్తామని చెప్పి నేడు ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 54,200మంది మధ్యాహ్న భోజన కార్మికులు మధ్యాహ్న భోజన పథకంపై ఆధారపడి జీవిస్తున్నారని పే ర్కొన్నారు. 23 సంవత్సరాలుగా వారి సమస్యలు పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు, సమ్మెలు, పికటింగులు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కోడి గుడ్డుకు రూ.5 ప్రభుత్వం చెల్లిస్తే బయట మార్కె ట్‌లో రూ.7కు దొరుకుతుందని, గ్యాస్ సిలిండర్లు నిత్యవసర సరుకులు ప్రభుత్వమే పంపిణీ చేయాలని కోరారు. పించను, ప్రమాద బీమా సౌ కర్యం కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాత రాజు సతీష్ మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులకు చాలీచాలని వేతనాలతో కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రతినెలా 5లోపు బిల్లులు చెల్లించాలని కోరారు. నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతన చట్టాన్ని అమ లు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. పద్మ, జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ కన్స్ట క్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా శుక్రవా రం భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర బిల్డిం గ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిరసన చేపట్టారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ అధికారికి వినతిపత్రం అందజే శారు. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో సుమారు 40,000మంది కార్మికులకు పైగా జిల్లాలో వివిధ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. యాక్సిడెంట్‌లో మృతిచెందితే రూ.10లక్షలు, సాధారణ మృతికి రూ.5లక్షల ప్రమాద బీమా, కార్మికుల ఆడపిల్లల వివాహ కానుక, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా క్లైములు తక్షణం అమలు చేయాలని కోరారు. పైరవీకార్ల దందాలు ఆగ డాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈశ్రమ్ కార్డుపై సంక్షేమ పథ కాలు అమలు చేయాలని, కార్మిక శాఖ సర్వర్ కెపాసిటీ పెంచి అన్ని రకాల అప్డేట్ చేసే అవకాశం ఏఎల్‌ఓలకు అధికారం ఇవ్వాలని అన్నారు. కార్మిక శాఖ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఆధార్ లిం కు రిస్టోరేషన్ గెజిటివ్ అటాచ్డ్ రేషన్ నిబంధనలను రద్దు చేసి అడ్డాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహిళా విభాగం బం డారి లావణ్య, శ్రీపతి వసంత,అనిత, రాధా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ప్రవేటీకరణకు వ్యతిరేకిస్తూ నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో విద్యుత్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తున్నామని యునైటెడ్ సిటీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి డివిజన్ పరిధి విద్యుత్‌శాఖ జంగేడు సబ్ స్టేషన్‌లలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... విద్యుత్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కోరారు. ప్రైవేటీకరణతో వినియోగదారు లకు ధరల పెరుగుతాయని, రైతులకు, గృహ, పరిశ్రమ వినియోగదారు లకు సబ్సిడీలు ఉండవని, ఉద్యోగుల సౌకర్యాలు, కార్మిక హక్కులు ఉండవ ని, లాభాల అర్జించటమే ధ్యేయంగా ప్రవేట్ కంపెనీలు పనిచేస్తాయని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేస్తూ 19న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిరసన, 25న చలో లక్నో, చలో ఉత్తరప్రదే శ్ పిలుపునిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయనున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా అ ధ్యక్షుడు భాస్కర్, సురేందర్‌రెడ్డి, చందు, ఎస్పీఎం కార్మికులు పాల్గొన్నారు.



'ఆదర్శ' ఉపాధ్యాయుల నిరసన బాట

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తమ సమస్యలు పరిష్కారం చేయాలని మండలంలోని ఎడ్లపల్లి గ్రామ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు నిరసన బాటపట్టారు. ఈ నెల 12 నుంచి జనవరి 4వ తేదీ వరకు భోజన విరామ సమయంలో వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు తెలియజేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం భోజన విరామం సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఆదర్శ పాఠశాలల్లో నిరసన తెలిపారు. పాఠశాలలో 16మంది వరకు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యా డైరెక్టరేట్లో విలీనం చేయాలని, ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు అందజేయాలని, ఒకే నోటిఫికేషన్ కింద ఎంపికైనప్పటికీ రెండో దశ నియామకమైన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు మెమో ప్రకారం మొదటి దశ వారితో సమానంగా నోషనల్ సర్వీస్, నోషనల్ ఇంక్రిమెంట్ వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మరణించిన ఉపాధ్యా యుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని, సీపీఎస్ డెత్ గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ అందించాలని, ప్రమోషన్లు వెంటనే చేపట్టి పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దశల వారీగా నిరసన కార్యక్రమాలు..

ఈ నెల 12, 13, 16, 17 తేదీల్లో నల్లబ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో ఫ్లకార్డులతో నిరసన.18వ తేదీన మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు అందజేత.19, 20వ తేదీల్లో భోజన విరామ సమయంలో ఫ్లకార్డులతో నిరసన తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా డీఈఓ, డీఐఈఓలకు వినతి పత్రాలు అందజేత.21, 22, 23 తేదీల్లో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మంత్రులకు వినతి పత్రాలు అందజేయడం.28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఒక రోజు దీక్ష, కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం. జనవరి 4న రాష్ట్ర హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహించునట్లుగా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శిరుప సంవిధ : ప్రిన్సిపాల్ దేవకి

నవతెలంగాణ -ములుగు





ములుగు జిలా జాకారంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో డిసెంబర్ 11, 12న 52వ జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. బండారుపల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతి విద్యార్థిని శిరుప సంవిధ జూనియర్ మ్యాథ్స్ విభాగంలో ఉత్తమ ప్రదర్శనకు గాను మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సింగారం దేవకి తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సింగారం దేవకి, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినిని, గైడ్ టీచర్స్‌గా వ్యవహరించిన చేకూరి సంతోష్ కుమార్, యూనస్ పాషా షేక్, ఎస్కార్ట్ టీచర్‌గా వ్యవరించిన ప్రసన్ కుమార్‌ను అభినందించారు.

భూపాలపల్లికి రింగురోడ్డు అవసరం..

- ప్రధాన సమస్యలను పరిష్కరిస్తాం..
- ఇవ్వని హామీలు సైతం నెరవేరుస్తాం...
- త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తాం
- నేడు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లికి రింగ్ రోడ్డు అవసరమని, నియోజకవర్గంలో ప్రధాన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని, ఇవ్వని హామీలు సైతం నెరవేరుస్తున్నామని, అర్హులైన లబ్దిదారులకు త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్ లు పంపిణీ చేస్తామని, నేడు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం మాత్రమే గడిచిందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. భూపాలపల్లి పట్టణానికి రింగురోడ్డు తప్పనిసరి అవసరం ఉందన్నారు. రెండు రాష్ట్రాలను కలుపుకొని జిల్లా ఉండడంతో పాటు, ఇక్కడ సింగరేణి, జెన్కో ఉందన్నారు. దీంతో వాహనాల రవాణా తాకిడి ఎక్కువైందన్నారు. ఇసుక, బొగ్గు, లారీల ద్వారా రోడ్డులో చెడిపోవడంతో పాటు, ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ద ష్టిలో ఉంచుకొని త్వరలోనే రింగ్‌రోడ్డుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. విద్య, వైద్యం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం ద ష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల ముందు అమలు కాని హామీలను ఎన్నో ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కోట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం జరిగిందన్నారు. కానీ తాము ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో బాగానే రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి 4 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇలాంటివి ఇవ్వని హామీలు చాలానే ఉన్నాయన్నారు. భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్ గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన లబ్దిదారులకు త్వరలోనే పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 2014,2018లో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉన్నప్పటికీ ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రభుత్వాన్ని బదనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో జీవోలు మారడం జరిగిందని తెలిపారు.416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇప్పటికే 300 మంది అర్హులైన లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. త్వరలోనే అర్హులైన వారిని గుర్తించడంతోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న 3500 ఇందిరమ్మ ఇండ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో నేడు జరిగే రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. భూపాలపల్లినియోజకవర్గంలోని భూపాలపల్లి, రేగొండ, గణపురం మండలాల్లో మంత్రుల పర్యటన కొనసాగుతుందన్నారు. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, వంద పడకల ఆసుపత్రిలో సమీక్ష సమావేశం, అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా పాలన విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి అప్పం కషన్, పుష్ప, మాలతి, పద్మ,కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్, శిరుప అనిల్, రేణుకతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటన షెడ్యూల్....

నేడు ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు.ఉదయం 11:40 గంటలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్దారం నుండి కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ , సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ లో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్లనున్నారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి భాస్కర్ గడ్డలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గత బీఆర్ఎస్ కేటాయించిన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలని తక్షణమే అందచేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. 20 రోజులుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వద్ద లబ్దిదారులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో లబ్దిదారులకు మద్దతుగా శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. భాస్కర గడ్డలో 416 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి కొంతమందికి హక్కు పత్రాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు. తక్షణమే లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సిగ్గం వెంకటరాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్స్, పార్టీ నా యకులు, కార్యకర్తలు, జాగృతి నాయకులు, వార్డు అధ్యక్షులు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల సంతకాల సేకరణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియా కేటీకే-1 ఇంక్లైన్ గని ఆవరణలో శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో కార్మికుల సంతకాల సేకరణా కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కల సాకా రం కోసం, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. సింగరేణి వ్యాప్తంగా 50వేల క్వార్టర్లు ఉన్నాయని, వాటిలో మెజార్టీ క్వార్టర్లు 40 సంవత్సరాలు పైబడి నవేనని, వాటిని కూల్చి ప్రతి కార్మికునికి 250 గజాల స్థలం, 30 లక్షల రూపా యల వడ్డీ లేని రుణం ఇవ్వాలన్నారు. ఈ సంతకాల ప్రతులన్నీ సంస్థ సీఎంఎం డికి, ముఖ్యమంత్రికి అందజేస్తామని అన్నారు. ఆయన వెంట మధు, నరసింహ, మల్లయ్య, నరసయ్య, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

'నగేష్‌యాదవ్'కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించి మహదేవపూర్ యూత్ కాం గ్రెస్ అధ్యక్షులుగా పర్శవేని నగేష్ యాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయనను మండల యూత్ నాయకులు కాట్రేవుల నవీన్ యాదవ్ మొదటిసారి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నగేష్‌యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన పరిష వేన నగేష్ యాదవ్ మహదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా గురువారం రాత్రి మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాటారం మండల యాదవ సంఘం నాయకులు స్వామి యాదవ్ రాజు యాదవ్ గ్రామ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- వైద్యాధికారి వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటిం చాలని తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి వినయ్ భాస్కర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమీక్ష స మావేశం నిర్వహించారు. మండలంలో కుష్టు వ్యాధిగ్రస్తులపై పూర్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించకుంటే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఇటీవల ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వినయ్ భాస్కర్‌ను సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ సందీప్, మెడికల్ ఆఫీసర్ రాజు,సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ముప్పతిప్పలు పెడుతున్న ప్రభుత్వం

జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతును రాజు చేస్తానని చెప్పి రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొరిక గోవిం ద్‌నాయక్ అన్నారు. ములుగు జిల్లాలో జగ్గన్నపేట గ్రామంలో కొనుగోలు కేం ద్రాన్ని బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పోలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు. గోవింద్‌నాయక్ మాట్లాడుతూ మొత్తం ధాన్యం తామే కొంటామని, సన్న ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పారని, కానీ కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని అమ్ముకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. క్వింటాకు 4 నుండి 7 కిలోల కోత పెడుతూ రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చే యకుంట రైతులే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. మాజీ సర్పం చ్ సానికొమ్ము ఆదిరెడ్డి, గడ్డమీద భాస్కర్, మండల ఉపాధ్యక్షులు కవంపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్

నవతెలంగాణ - ములుగు



సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి తక్షణమే రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నాలుగో రోజు శుక్రవా రం నిరవధిక సమ్మెలో సహదేవ్ పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం వరంగల్ ఏకాశిలా పార్క్ లో చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు సమ్మె సందర్భంగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు విస్మరించారని అన్నారు. దీక్షాస్థలికి వచ్చి అధికారులు భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమం మాదిరిగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యచరణ ప్రణాళిక ఉండాలని తెలిపారు. సమగ్ర శిక్ష రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె రాజయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ఏపీఓ హేమ పటేల్, మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశా ధికారి కుమార్‌పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బి విష్ణు, సహాయ కార్య దర్శిలు వసంతలక్ష్మి, విష్ణు,కార్యవర్గ సభ్యులు సుజాత, వెంకటేశ్వర్లు, వెంకట లక్ష్మి, లలిత,దేవి,రమేష్ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ...డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణపై ఎదే ని పొరపాటు జరిగితే ఆయా శాఖల అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజీబివి పా ఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్య క్రమానికి ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లితండ్రులు వస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబివి ప్రత్యేక అధి కారులు, వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, మోడల్ రెసిడెన్షియల్ మరియు కెజీబివి వసతి గృహాలు 61 ఉన్నాయని అన్నింటిలో ప్రారంభోత్సవ కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 14న చేపట్టినందున జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పగడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రు లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లా లోని వసతి గృహాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేయనున్నారని, ఏర్పాట్లు పండుగ వాతావరణంలో ఉండాలన్నారు.

కాస్తులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



రెవెన్యూ పరిధిలో కాస్తులో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం హక్కు పట్టా ఇవ్వా లని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పస్రా రైతు సంఘం కార్యాలయంలో సంఘం మండల కమిటీ సమావేశం సామ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఏడాది గడుస్తున్నా ఆ ఊసే లేదని ఆరోపిం చారు. మండలంలో వేలాదిమంది రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ బుక్ ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తలాపున గోదావరి ప్రవహిస్తున్న ములుగు నియోజకవర్గంకు మాత్రం గోదావరి జలాలు అందడం లేదని అన్నారు. లక్నవరం చెరువులోకి గోదావరి నది జలాలు మళ్లించాలని అన్నారు. లక్నవరం కాలువల మరమ్మత్తు నేటికీ నోచుకోలేదని, వెంటనే కాలువల లైనింగులు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సంఘం మండల కమిటీ నాయకులు మారబోయిన సారయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, యానాల ధర్మారెడ్డి, కన్నోజు సదానందం, సప్పిడి ఆదిరెడ్డి, సామ శ్రీనివాసరెడ్డి, గుండు రామస్వామి, మోడం కృష్ణ, లెనిన్, కాప కోటేశ్వరరావు, ఆగిరెడ్డి పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్నవరం చెరువు ప్రధాన కాలువలలో ఒకటైన శ్రీ రాంప తికాలువ పూడికతీత పనులు శుక్రవారం ప్రారంభించారు. రైతులు అడిగిన వెం టనే మంత్రి ధనసరి సీతక్క స్పందించి కలెక్టర్ నిధుల నుండి మూడు లక్షల రూపాయలను మంజూరు చేయడం సంతోషంగా ఉందని ఆయకట్టు రైతులు తెలిపారు. ఇందుకు మంత్రి సీతక్కకు, కలెక్టర్ దివాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాంపతి కాలువ కింద సుమారు 1100 నుండి 1500 ఎకరాలు సా గు చేసుకుంటామని అన్నారు. కోటగడ్డ, గాంధీనగర్, మొద్దులగూడెం, ఎల్బినగర్, బాలాజీనగర్, సంద్రగూడెం, పాపయ్యపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

15న యూటీఎఫ్ ములుగు జిల్లా మహాసభలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు శనివారం జరగాల్సిన టీఎస్ యూటీఎఫ్ ములుగు జిల్లా 4వ మహాసభలు అనివార్య కారణాలవల్ల 15(ఆదివారం)న నిర్వహిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ ములుగు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమ్మయ్య, వాసుదేవ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వాసుదేవరెడ్డి సమ్మయ్య మీడియాతో మాట్లాడారు. 15న పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభలకు రాష్ట్ర బాధ్యులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై ప్రసంగించనున్నారని, ములుగు జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్ మెస్ బిల్లులు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



సంక్షేమ హాస్టల్స్‌పెండింగ్ మెస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల కార్యదర్శి బట్టు స్వామి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ గత మూడు నాలుగు నెలల నుంచి పెండింగ్ మెస్ బిల్లులు విడుదల కాలేదని, వార్డెన్లు అప్పులు చేసి వారి మెడలో ఉన్న చైన్లు బ్యాంకులో తనుక పెట్టి నిత్యవసర సరుకులు తీసుకొచ్చి విద్యార్థులకు భోజనం పెడుతున్నారన్నారు. బిల్లులు వి డుదల చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశా రు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ, జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్, స్వామి, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com

త్వరలోనే సిటీ స్కాన్ సేవలు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాత శిశు ఆరోగ్యకేంద్ర సందర్శనలో భాగంగా సిటీ స్కాన్ లేకపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గమనించి డి ఎం ఈ, మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో నిరుపేద రోగులకు ఆర్థిక భారం తప్పించేందుకు, అలాగే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి సిటీ స్కాన్ యంత్రం మంజూరైన నేపథ్యంలో ఎర్బిస్ కంపెనీ ప్రతినిధులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావుతో కలిసి కలెక్టర్ తో సమావేశమై ఇన్స్టాలేషన్ ప్రక్రియపై సమీక్షించారు. త్వరలోనే ఈ సిటీ స్కాన్ యంత్రం ఆసుపత్రికి చేరుకుంటుందని, ఆ వెంటనే ఇన్స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు.

పరకాలలో టాస్క్ ఫోర్స్ దాడులు

నవతెలంగాణ-నడికుడ



పరకాల పట్టణంలో నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లను అమ్ముతు న్నాడన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజు పరకాల పట్టణంలోని షాపులో తనిఖీలు చేయగా సత్యనారాయణ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు క్రయవిక్రయాలు చేస్తున్నట్లు నిర్ధారించి అతని వద్దనుండి 80,160 రూపాయల విలువ గల వాటిని స్వాధీనపరచుకొని తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో పరకాల ఎస్ఐ శివకష్ణ, టాస్క్ ఫోర్స్ బందం పాల్గొన్నారు.

మనుమయ సంఘం ఆధ్వర్యంలో సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తికి చెందిన మారోజు శంక రాచారి కుమార్తె వివాహం సందర్భంగా మనుమయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మనుమయ సంఘం నాయకులు మాట్లాడుతూ బ్రహ్మాచారి పుట్టు కతోనే అంధుడని అన్నారు. అంధత్వంతో ఇబ్బందులు పడుతూ పాటలు పాడు తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. పేదరికంఅనుభవిస్తున్న బ్రహ్మాచారి కుమార్తె వివాహానికి ఆర్థికసహాయాన్ని అందించి అండగానిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామజిల్లా సంఘ సభ్యులు గాంధారి రమేష్, గాంధారి శ్రీనివాస్, పాలకుర్తి మండల కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులు గాం ధారి సంపత్, అబ్బోజు యాకస్వామి, కాసోజు సమ్మయ్య చారి, పగిడోజు వెంకటా చారి, ఆరేంద్ర అరవింద్, జలంధర్, దామోదర్, శేఖర్, రాజు ,శుక్రాచారి ,సోమ నర్సయ్య ,యాదగిరి, బంగారి, పరిపూర్ణ చారి, కష్ణమాచారి, ఉపేంద్ర చారి ,వెంకటాచారి, ఇతరులు ఆకుల నాగరాజు, సింగ మహేందర్ రాజు పాల్గొన్నారు

పాపిరెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని వనపర్తికి చెందిన మర్రి పాపిరెడ్డి పాల ఉత్పత్తి దారులకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా పాలఉత్పత్తి డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం 5 వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లాపాల కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి ఉపాధ్యక్షులు దామర నాగరాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, డైరెక్టర్లు జొన్న గాని రాజు ,రాగం నారాయణ సోమిరెడ్డి మేనేజర్ హరికష్ణ ,లింగారెడ్డి , నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీనీ కలిసిన లింగరాజు

నవతెలంగాణ-నర్మెట్ట



బీసీ కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి నీ హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యా లయంజనగామ జిల్లా యూత్ కార్యదర్శి పరిధిల లింగరాజు. మర్యాద పూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా కా ర్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బీసీ క మిషన్ మెంబెర్ రంగుబాల లక్ష్మీ, జనగామ జిల్లా యూత్ కార్యదర్శిగా లింగరాజు కు, బాలలక్షి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలపేతం కోసం కషి చేయాలని, యువత అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

శివాలయంలో ఐమాక్స్ లైట్లు

నవతెలంగాణ-నర్మెట్ట



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ నియోజకవర్గ అభివద్ధి లో భాగంగా ప్రతి గ్రామంలో వీధి లైట్ల ఏర్పాటు కోసం వారి సూచన మేరకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ ఫండ్ కింద నర్మేట మండల కేంద్రంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి శివా లయంకు ఒక లక్ష రూపాయల విలువ గల ఐమాక్స్ లైట్లు ప్రారంభించనారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్. మాజీ కళ్యాణం మురళి. శివాలయ కమిటీ కార్యదర్శి జంగిటి అంజయ్య, దేవులపల్లి భాగ్యలక్ష్మి ప్రతాప్ గారు. గ్రామ ఉపాధ్యక్షులు కొన్నె తిరుపతి, కొన్నే అంజయ్య, లిముక్కెర రాజేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె ప్రభుదాస్, చెవుల రాజు, తిగుళ్ల భూపతి రెడ్డి. మేకల పెద్దాపురం, పులి మధుసూదన్, సంగీ మల్లేష్. బత్తుల కిట్టయ్య. దన్నారపు మురళి. ప్రజ్ఞాపురం యాదగిరి.తదితరులు పాల్గొన్నారు.

19న జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ రాక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డా జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఏక సభ్య కమీషన్ డిసెంబర్ 19న విచారణ కోసం జిల్లాకు వస్తున్నట్టు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శుక్రవారంతెలిపారు. షెడ్యూల్డు కులాల ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు ఆయన హనుమకొండ జిల్లాకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ ఎస్సీ కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హనుమకొండ కలెక్టరేట్‌లో హాజరై తమ వినతులు ఇవ్వాలని కోరారు. 11 గంటల నుండి మధ్యాహ్నాం 2గంటల వరకు జస్టిస్ షమీమ్‌అఖ్తర్ వినతులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

సీసీఐ రైతు పత్తి కొనుగోలు చేయడం లేదని ఆందోళన

కలెక్టరేట్లో రైతు నిరసన ప్రదర్శన...



నవతెలంగాణ-జనగామ

రైతు తమ పత్తిని సిసిఐ అధికారులు కొనుగోలు చేయడం లేదని కలెక్టరేట్లో నిరసనను వ్యక్తం చేశారు. దేవరుప్పుల మండ లం నిర్మల గ్రామానికి చెందిన కట్ల పరశురాములు అనే రైతు తాము ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ అధికారులు తీసుకోవడం లేదని నిరసిస్తూ శుక్రవారంకలెక్టరేట్ ప్రధాన గేటుకు పత్తితో కూడిన ట్రాక్టర్ అడ్డంగాపెట్టి నిరసన తెలిపాడు. ఆరుకాలం పండించిన పత్తిని రైతుకట్ల పరశురాములు నెల్లుట్లలోని సత్య సాయి కాటన్ మిల్లులో అమ్మేందుకు తీసుకెళ్లాడు. పత్తి ఎరుపెక్కిందని కాయ, కాయగా ఉంది అని పత్తిని సిసిఐ అధికారులు కొనుగోలు చేయలేదు. తాము పండించిన పత్తిని అధికా రులు కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతు జిల్లా కలెక్టరేట్ వద్దకు ట్రాక్టర్లో తీసుకుచ్చి దారికి అడ్డంగా పత్తి ట్రాక్టర్ పెట్టి నిరసన తెలిపాడు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్‌ను అక్కడికి పంపించగా అధికారులతో మాట్లాడడంతో రైతు పత్తిని కొనుగోలు చేశారు.

సొంతింటి కలను నేరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



- నిర్దేశించిన మార్గదర్శకాలతో సర్వే
- స్టేషన్‌ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్ లతో కలిసి ఆయన ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు చేపట్టిన సర్వేలో భాగంగా జరుగుతున్న సర్వే తీరుపై మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటికలసాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు.

ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూనుకుందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి 63420 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, కొత్త దరఖాస్తులకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఈ సర్వేలో భాగస్వాములను చేయాలని, అలాగే గ్రామస్థాయిలో విస్తత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, సర్వేకి సంబంధించిన వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పత్రాల ఆధారంగా యాప్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న సర్వే ప్రక్రియ గురించి ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీఎం గౌతమ్‌లు పాల్గొన్నారు.

గీత దాటితే వేటు తప్పదు : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

- కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, పార్టీ ఆదేశాలను విస్మరించి గీత దాటితే వేటు తప్పదని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేరువేరుగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పేదలను గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల వివరాలను అధికారులు సర్వే ద్వారా సేకరిస్తున్నారని తెలిపారు.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 ఏళ్లలో లూటీ చేసిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్ర జా ప్రభుత్వం



సంక్షేమ పథకాల అమలులో రాజీపడకుండా పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా దఢ సంకల్పంతో ముందు కు సాగుతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి కార్యకర్తలు అండగా నిలవాలని పిలు పునిచ్చారు. సమన్వయ కమిటీ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావతు సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్,వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జలగం కుమార్, అడ్డూరి రవీందర్ రావు, సీనియర్ నాయకులు కోడూరు మురళీధర్ రెడ్డి, గుగ్గిళ్ళ ఆదినారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పర్యవేక్షణ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు చెయ్యాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని 20, 2వ వార్డుల్లో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సమాచారం అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం ఉందా? ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది? ఖాళీ స్థలం ఉంటే ఎక్కడ ఉంది, అందుకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా? అని ఆరా తీశారు. అలాగే దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే చేపట్టే వార్డులకు సంబంధించిన దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారాన్ని అందించాలన్నారు. అలాగే నియమనిబంధనలను పాటిస్తూ.. ఎటువంటి తప్పులు లేకుండా సరైన విధంగా సమాచారాన్ని సేకరించి, ఆన్లైన్లో నమోదు చేయాలని సర్వేయర్ లను కలెక్టర్



ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు..సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, తదితరులు పాల్గొన్నారు.

భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్న వారిపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలి



నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని బొమ్మకుర్ గ్రామఫరిదిలో ఉన్న రైతుల భూముల్లో అడవికేశ్వపూర్ వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బొమ్మకురు రైతులు జిల్లా కలక్టర్ కార్యాలయంలో ఏవోకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గ్రామ రైతులు మాలోత్ కిషన్ మాట్లాడుతూ అడవికేశ్వపూర్ మరియు బొమ్మకూర్ గ్రామానికి నక్ష దారి ఉందని ప్రతి ఒక్కరూ అదే దారిలో పోతున్నారు కానీ కొందరు వ్యక్తులు ఆ నక్ష దారి ని కబ్జా చేసుకొని గిరిజనుడినీ అయిన మాభూముల్లో రోడ్డు మార్గం ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు ఉద్దేశ పూర్వకంగా నా భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అదే విధంగా ఆ వ్యక్తులకు జనగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు జిల్లా అధ్యక్షుడు సహకరిస్తున్నారనీ మండల అధ్యక్షుడు స్వయంగా మా భూమి దగ్గర వచ్చి పరిశీలన చేశారన్నారు. దీనిపై పోలీసు అధికారులు కూడా చూడనట్టు ఉంటున్నారు అన్నారు. డీసీపీ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు కనకయ్య మాలోత్ రాజు, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన జీఎం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను సందర్శించేందుకు శుక్రవారం కాజీపేటకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ బృందం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్న పవర్ మేక్ కార్యాలయ ఆవరణలో కలిసి కాజీపేట రైల్వే జంక్షన్‌ను అభివృద్ధి చేయడానికి 15అంశాలతో వినతిపత్రం సమర్పించారు. అందులో పేర్కొనబడిన అంశాలు కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని. కాజీపేట రైల్వే పాలి క్లినిక్‌ను సబ్ డివిజనల్ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ సరైన సిబ్బందిని నియామకం చేయాలని, వ్యాగన్ పిఓహెచ్. పనులను వేగవంతంగా నిర్మించాలని, కాజీపేటటౌన్ స్టేషన్‌ను రైల్వే కారిడార్ (చర్లపల్లి రైల్వే స్టేషన్) లాగా నిర్మాణం చేయాలని, సౌత్ సెంట్రల్ రైల్వేలో 1000 ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ దాటాయి కాబట్టి కాజీపేటలోఎలక్ట్రిక్ లోకో పిఓహెచ్‌ను నిర్మాణం చేయాలన్నారు. కాజీపేట రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ భవనం నిర్మాణం జరిగి 138 సంవత్సరాలు ముగిశాయి కనుక రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కు నూతన భవనం నిర్మించి ఇవ్వాలని , 3200 సభ్యత్వం కలిగిన కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూను పూర్తిస్థాయిలో అభివద్ధి పరచాలన్నారు. కాజీపేట రైల్వేజనరల్ ఇన్స్టిట్యూట్‌లో మహిళ సభ్యులకు ప్రత్యేక వసతులు కల్పించాలని, రైల్వే స్టేడియంలో సింథటిక్ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయాలని, ఇండోర్ షటిల్ కోర్టును వుడెన్ కోర్టుగా మార్చాలని, గత 15 సంవత్సరాలుగా కాజీపేట రైల్వే కార్మికుల ఆకాంక్ష అయిన స్విమ్మింగ్ పూల్ ను నిర్మాణం చేయాలని, రైల్వే కార్మికుల పిల్లల కోసం స్కేటింగ్ గ్రౌండ్ నిర్మించాలని, కాజీపేట రైల్వే స్టేడియంలో రోడ్డుకు అనుసంధానంగా మట్టిని నింపి అందులో వర్షం నీరు నిలువ ఉండకుండా ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే కమ్యూనిటీ



హాలు మరమ్మతులు చేసి దానికి ఏసి నిర్మించి రెండవ డైనింగ్ హాలును నెలకొల్పాలని రైల్వే జీఎంకువి నతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలం గాణ రైల్వేఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ్ర నర్సింగరావు,కో-కన్వీనర్లుడి.రవీందర్, పీ.రమేష్, జి.భాస్కర్. ఎస్.లక్ష్మీనారాయణ, వైస్‌చైర్మన్లు శ్రీనివాస్, టి.ప్రవీణ్, మహేష్, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా జనగామ

- యువత మత్తుకు బానిస కావొద్దు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఈ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కషి చేయాలన్నారు. అలాగే మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించినట్లైతే, వారి సమాచారాన్ని తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో పనిచేసే సిబ్బంది, ఆ పరిసరాల్లో ఉండే షాపు యజమానులు, వర్కర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసే ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలన్నారు. మాదకద్రవ్యాలను రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనుమానిత ప్రాంతాల వద్ద పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా పెట్టాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో వైద్య శాఖ ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సీఐ ప్రభావతి, జనగామ ఏసిపి పార్థసారథి, ఘనపూర్ (స్టేషన్) ఏసిపి భీం శర్మ, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కుటుంబానికి స్వర్ణకారుల చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

విశ్వబ్రాహ్మణ కుటుంబానికి స్వర్ణకారులు చేయూతనందించి ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. పాలకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణుడు శంకరాచారి పుట్టుకతోనే అంధుడు. శుక్రవారం శంకరాచారి కుమార్తె వివాహానికి స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో 20 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలా చారి,ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ పెండోట వెంకటాచారి,పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు,కార్యదర్శి కడార్ల భానుచందర్, రామగిరి దామోదర్,నంగునూరు సత్యం, శ్రీపాద శ్రీరాములు,మారోజు బిక్షపతి, మరోజు ఉపేంద్ర చారి, విశ్వనాధుల మోహన చారి, పెండోట రవీంద్ర చారి, సోమేశ్వర చారి,శివతేజ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జడ్పీ సిఈఓ మాధురి షా, శుక్రవారం సందర్శించి పర్యవేక్షణ చేశారు.ఇళ్ల సర్వే జరుగుచున్న విధానం పై సంతప్తి వ్యక్తం చేయడం జరిగినది, నెల్లుట్ల గ్రామంలో ఇంటికి వెళ్లి స్వయంగా సర్వే ప్రక్రియను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే యాప్ టెక్నికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని, తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని స్థానికి పం.కా. శ్రీనివాస్ కి సూచనలు చేసారు.ఎంపిడివో కార్యాలయం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి , సూపరింటెండ్ సీతారాములు స్థానిక పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

గొల్ల కుర్మసంఘం అధ్యక్షుడుగా పరిదే మల్లేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామ గొల్ల కుర్మ సంఘం నూతన కమిటీ నియామకం సభ్యులచే నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా పరిదే మల్లేష్, ప్రధాన కార్యదర్శి గా బోడ ఐలయ్య , ఉపాధ్యక్షులు గా వసపరి నర్సిములు, కోశాధికారి గా మంత్రి సిద్ధులు , కార్యవర్గ సభ్యులు గా తుప్పతి బాలయ్య రెంట శ్రీనివాస్, బండి నాగేష్ ,బడికె బాల సిద్దులు, పోతుల చంద్రమౌళి, బడికె బాలరాజు , బీజని నరేష్ ,సలహా దారులు, సభ్యులు బుడిగ చండీ,పోతుల రాములు,కే లింగం ,బాలరాజు, తుప్పతి నర్సిములు,సిద్ధయ్య , నవీన్,కిష్టయ్య ,పలువురు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన దేవసాని రామకష్ణ అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లపల్లి భవాని చంద్రశేఖర్ సహకారంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ దాతల సహకారంతో పేద కుటుంబాలను ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,ప్రతినిధులు వర్రే కుమారస్వామి, రాపోలు రాము తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగానే శిలాఫలకం ధ్వంసం

నవతెలంగాణ-పాలకుర్తి



అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ప్రారంభో త్సవాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏర్పాటుచేసిన శిలాఫలకాలను కుట్రపూరితంగా ధ్వంసం చేశారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ విమర్శించారు. మండలంలోని కష్టపురం గ్రామంలో అభివృద్ధి పనులకు ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడంతో శుక్రవారం కిష్టాపురం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చిన్న గ్రామాల అభివద్ధికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోట్లాది రూపాయలు వెచ్చించారని తెలిపారు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, జరుకపుల బాలు నాయక్, మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, నాయకులు దొంతమల్ల గణేష్, బోడ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విలీనగ్రామాలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలని సీపీఐ(ఎం) పట్టణ నాయకులు నక్క సైదులు డిమాండ్ చేశారు. ప్రజాసమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు వీరారం తండా, చెరువు కొమ్ము తండా, ముత్యాలమ్మ తండాలలో సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) పట్టణ నాయకులు హేమానాయక్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా నక్క సైదులు మాట్లాడుతూ మున్సిపాలిటీ విలీన గ్రామలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సీపీఐ(ఎం)పట్టణ నాయకులు నక్క సైదులు డిమాండ్ చేశారు. ఈ సర్వే లో సీపీఐ(ఎం) బృందం దృష్టికి వచ్చిన స్థానిక సమస్యలు అంతర్గత రోడ్లు, వీధి లైట్లు, పెన్షన్లు, మురికి కాలువలు, సమస్యల పరిస్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉపేందర్, సతీష్, సురేందర్, గాడిపెల్లి వెంకటేష్, పద్మ, గుగులోత్ కిషన్, బాలు, లల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ పరిధిలోని మాన్సింగ్ తండా భజన తండాలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను నిర్మించాలని సీపీఐ(ఎం) పార్టీ వార్డు బాధ్యులు ఎండీ.రజాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . శుక్రవారం ఇంటింటికి సీపీఐ(ఎం) సమస్యల అధ్యయనం లో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో భజన తండా, మాన్సింగ్ తండాలను సర్వే బృందం శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఎండీ.రజాక్ మాట్లాడుతూ అభివృద్ధి జరుగని వార్డులో తక్షణమే సౌకర్యాలను కల్పించాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి దశలవారీగా తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు బాబు మియా, లీల, రఫీ, నరేష్ కవిత కృష్ణ రమణ, పద్మ విజయ, పండు వెంకన్న, సీపీఐ(ఎం) సర్వే బృందం పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వేల్పుల సత్యంనగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం లో భాగంగా 13వ వార్డులో బోడ శంకర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రమేషు, బాలు, విజయ, మనీ, సరూప వెంకన్న, శ్రీరాములు, నానికి, బ్రహ్మం శ్రీను, వెంకన్న, వీరన్న, పిక్కి, ఆజాద్ జ్యోతి, విజయ, రఘు, వెంకటేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బయ్యారం:



తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. శుక్రవారం పార్టీ ఇంటి ఇంటికి సర్వేలో భాగంగా మండలంలోని జగ్గు తండా పంచాయతీలో ప్రజా సమ స్యలను అడిగి తెలుసుకోగా ప్రధానంగా తాగునీటి సమస్య, వీధి లైట్లు, సీసీ రోడ్డు, డ్రైనేజీ, గ్యాస్ సబ్సిడీ, పింఛన్లు, ప్రధానంగా వాటర్ ట్యాంక్ వద్ద మురుగు నీరుతో అశుభ్రంగా ఉందని తదితర సమస్యలను సర్వేలో తెలుసుకున్నారు. ఈ ప్రజా సమస్యల సాధనకై సీపీఐ(ఎం) పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని సర్వే బృందం తెలిపింది. పైసమస్యల సాధన కై ప్రభుత్వానికి ఈ నెల 18 న తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండా రాజన్న, నంబూరి మధు, విడికొండ చంటి, అంగిరేకుల నాగేశ్వరరావు, శ్యాంసుందర్, వెంకటేష్, బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఆరుగ్యారంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దొనుక దర్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేలో ప్రజలను పది సంవత్సరాల గత ప్రభుత్వ పాలకులు, ఈ నూతన ప్రభుత్వ పాలకులకు తేడాలు ఏమైనా ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, ధరావత్ ప్రవీణ్, దొనుక యాకాంత, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 30 వ వార్డులోని హెబీయ దాసరి బజార్‌లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మాజీ వార్డు కౌన్సిలర్ షాగంటి భాగ్యమా డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ శాఖ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం(తెలుసుకోవడం) కోసం సీపీఐ(ఎం) ఇంటింటి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ నాయకులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వార్డు కౌన్సిలర్ శాగంటి భాగ్యమ్మ మాట్లాడారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు గాడిపెల్లి ప్రమీల, హనుమంతరావు నగర్ కాలనీ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మాదాసు రాజు, సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు సూర్యపు ముత్తయ్య, గాడిపెల్లి శ్యామ్, పాక నాగార్జున, పూల ఉపేందర్, శాగంటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హామీలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను కేసముద్రం వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్‌రాజు, ఎంపీడీవో క్రాంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, ఎంటిఓ కాలేరు యాదగిరి, బండారు దయాకర్, బండారు వెంకన్నలు శుక్రవారం ప్రారంభించారు. విడతల వారీగా అందరికీ ఇండ్లు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని, ముందుగా దరఖాస్తు చేసుకున్న వారిలో ఇల్లు లేకుండా ఖాళీ స్థలం ఉన్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, కొంతం శ్రీను, గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, పెద్దగాని రవి, బొడ్డు భిక్షం, చింతనూరి చిన్న వెంకన్న, దేవరబోయిన రాజు, మేక వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం వల్ల, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమయ పాలన పాటించకుండా తన ఇష్టారీతిగా వార్డెన్ వ్యవహరిస్తూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కావున జిల్లా అధికారులు వెంటనే స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, వినోద్, యాకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువకు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

యాసంగి పంటలకు సాగునీరు అందించాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



రైతులు యాసగి పంట సాగు చేయడానికి ఎస్సారెస్పీ డీబీఎం- 48 కాలువ ద్వారా నీటిని తక్షణమే వదిలి రైతులను ఆదుకోవాలని సీపీఐ (ఎం)పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ బృందం రైతులు ఇంటి ఇంటి సర్వేలో భాగంగా మర్రికుంట దగ్గర ఎస్సారెస్పీ కాలువ తెగిపోయిన కాలువను సందర్శించి శుక్రవారం ఆయన మాట్లాడారు. బొల్లి కొండ నుండి వచ్చే ఎస్సారెస్పీ కాలువ డీపీఎం-48 నుండి . 10ఆర్1 నాగారం వచ్చే సాగునీరు అందించే కాలువ గత ఆరు నెలల క్రితం కోతకు గురై 200 మీటర్ల వరకు దెబ్బతిందని కోతకు గురై సాగునీరు అందించడానికి వీలు లేకుండా పోయిందన్నారు. కాలువ దాదాపు 23 కిలోమీటర్ల మేర వ్యవసాయం భూములకు నీరు అందించేది. ఇట్టి కాలువ ఇనుగుర్తి మండలంలోని గ్రామాలకు నెల్లికుదురు మండల పరిధిలో గల నాగారం, మీటియాతండా , రాతీరాంతండా, నైనాల, నెల్లికు దురు, మదనతూర్తి, మర్రి కుంట తండా, రాజుల కొత్తపల్లి,కాచికల్, రామన్నగూడెం, తదితర గ్రామా లలో వేలాది ఎకరాల సాగు భూములకు ఈ కెనాల్ ద్వారా వ్యవసాయ భూములకు నీటిపారకం ఉందని తెలిపాడు. తక్షణమే సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి యాసంగికి నీరు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు రవి, భూక్య ప్రవీణ్, ధారావత్ పాన్య, వాంగోతు రవి, బిచ్య శీను, లక్పతి, సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, బాణాలయాకన్న, తోట నరసయ్యలు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పితే పతనం తప్పదు



సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే పతనం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని సీపీఐ(ఎం) ఒకటవ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 27వ వార్డులో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సమ్మెటరాజమౌళి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకుఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి బయ్యారం అటవీ ప్రాంతంలో కొన్ని దశాబ్దాల పాటు తీసిన తరగని ఇనుప ఖనిజ సంపద ఉన్నందున తెలంగాణ రాష్ట్ర విభజన విషయంలో ప్రధానంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని తెలంగాణ విభజన చట్టంలో నిర్ణయించబడింది. ఈ పరిశ్రమ ఏర్పాటు అయితే దీంతో పాటు ఉక్కు పరిశ్రమకు అనుబంధంగా అనేక చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి దొరుకుతుందని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమను స్థాపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. కాని సీపీఐ(ఎం) ఇంటింటి సర్వేలో గృహ జ్యోతి 40శాతం మందికి రావటం లేదని చెప్పారు. అదేవిధంగా రూ.500 గ్యాస్ పథకం 60 శాతం మందికి డబ్బులుఎకౌంట్లలో పడటం లేదని చెప్పారు. పేద మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500 యువ వికాసం పథకం, రైతు భరోసా పథకం. ఊసే లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వీరనేని సుధాకర్, .పంజాల ఉపేంద్ర, కుడికంటి అనిత , బోనగిరి దేవేందర్ , జనగాం సైదులు. నక్క శాంత, కొండ కృష్ణవేణి. కొండ లక్ష్మి.తెలకపల్లి రామ్ నర్సమ్మ, వరల స్వప్న, అజ్మీర సరిత .కట్ల రేణుక. ఎస్కే. రహీం. గుర్రాల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

. గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలనే డిమాండ్‌తో డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు, గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జీఎంపీఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక మెజారిటీతో గెలిపించుకున్నారని ఎన్నికల హామీగా రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ రెండో విడత గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల కాపర్లు, గొల్ల కురుమలు డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ఎదుట నిర్వహించే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో



జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, జీఎంపీఎస్ నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, గజ్జి యాకయ్య, బొమ్మసాని అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో.. ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి..

ఉక్కు పరిశ్రమతో యువతకు ఉపాధి కల్పించాలి

తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్)డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం:



బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్, భూక్య హరి నాయక్‌లు తెలిపారు. శుక్రవారం ప్రజా సమస్యల అధ్యయనం సందర్భంగా మండలంలోని కొత్తగూడెం, లింగగిరి తండా, బాలాజీపేట, సంతులాల్ పోడ్‌తండా గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను ప్రక్కదోవ పట్టించే విధంగా ఉందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో పేర్కొన్నారని కాని దానిని ఏర్పాటు చేయడంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని చేసిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఉక్కు పరిశ్రమ పట్ల సరియైన శ్రద్ధ చూపడం లేదన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని, మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పలు అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈసర్వే కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా వెంకటేశ్వర్లు, శోభన్‌నాయక్, మన్సూర్ నాయక్, గ్రామ కార్యదర్శి సతీష్, మోహన్, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ -కురవి



శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ పాలకమండలి సభ్యులచే ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాలక మండలి ధర్మకర్తలుగా బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగల జనార్ధన్ రెడ్డి, ధారావత్ రజిత, గడీల భిక్షపతి, పొద్దుటూరి సత్యనారాయణ, భూక్య సక్రునాయక్, గుగులోత్ సోమ్లా నాయక్, వెంపటి శ్రీను, తీగల వెంకటేశం గౌడ్, కాపుల మల్లికార్జున్, ఆలయ అర్చకులు ఆర్.శీనివాస్, చైర్మన్‌గా కొర్ని రవీందర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పాలక మండల సభ్యులు దేవాలయ అభివృద్ధికి తమ వంతు సేవలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు అంబాటి వీరభద్రం, ఆవిరె మోహన్‌రావు, బండి శ్రీనివాస్, నారాయణ రాజేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు డాక్టర్, దడిగల శరత్ , జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్లు, భాధావత్ రామునాయక్, బండి లక్ష్మారెడ్డి, మేక దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ, వద్దుల శోభ సురేందర్‌రెడ్డి, చిన్నం భాస్కర్, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, కామిండ్ల వీరన్న, ఆనందం, మిరియాల లక్ష్మయ్య, కొత్త ఏకరాజ్, సిలివేరు అనిల్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

17న తలపెట్టిన మహాధర్నాకు తరలించాలి

టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-పెద్దవంగర:



రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర జీపీ కార్మికులను కలిసి, ఈనెల 17న చలో హైదరాబాద్ మహాధర్నాకు తరలిరావాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. సంవత్సర కాలంగా ప్రజా పరిపాలన కొనసాగించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రతినెల మొదటి తారీఖున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీల్లో అదనపు సిబ్బందిని నియమించి, పని భారాన్ని తగ్గించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే మహాధర్నాకు జీపీ కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాల సోమ నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తొగరు మధుకర్, మండల నాయకులు పైండ్ల లక్ష్మణ్, కందుకూరి పద్మ, జలగం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ విజ్ఞప్తి

నవతెలంగాణ -మరిపెడ



తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని రెగ్యులరైజేషన్, ఉద్యోగభద్రత, కేర్ టేకర్ల నియామకం తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, సమ్మె చేస్తున్న వారితో చర్చలు జరిపి పోరాటాన్ని విరమింపజేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు లింగా నాయక్, ప్రభాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కేజీబీవీ, యూఆర్ఎస్, ఎంఆర్‌సీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమ్మెలో ఉన్నందున బాలికల విద్యకు, ఎంఆర్‌సీ కార్యాలయంలో పనులకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు.

చిల్లంచర్లలో సీపీఐ(ఎం) సర్వే..

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు దొంతు సోమన్న, పాల్వాయి రామన్నలు సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు, ఆ ఒక్కటి తప్ప మిగతా ఏవీ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాశబోయిన వెంకన్న, శివ, చంద్రమౌళి, దూడపాక రామకృష్ణ, చింత ఉప్పలయ్య చినపోయిన వెంకన్న, తూము మీనా, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామంలో కూలిన గద్దెను పునర్నిర్మించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నైనాల గ్రామంలో దహన సంస్కారాలు చేసే గద్దె కూలిపోయిందని వెంటనే దాన్ని పునర్నినిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ మండల మాజీ కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, ఆ గ్రామ శాఖ కార్యదర్శి బాణాల యాకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం నైనాల గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని వైకుంఠధామాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో తోట నరసయ్య, రామరాజు, సమ్మయ్య బత్తిని వెంకన్న పెరుమాండ్ల వెంకన్న, ఆకుల యాకయ్య, వై.వెంకన్న నన్నే బోయిన లచ్చయ్య మామిళ్ళపల్లి నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

చల్లాల యాకయ్యకు సీఐటీయూ నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా నాయకుడు చెల్లాల యాకయ్యకి సీఐటీయూ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసారు. శుక్రవారం గాంధీ పురంలో జరిగిన అంత్యక్రియల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంటా ఉపేందర్, పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేసిన యాకయ్య అకాల మరణం కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. ఈఅంత్యక్రియల్లో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి



నిలువు నీడలేని నిరుపేదలను గుర్తించి వారికి గూడు కల్పించాలని మండల ప్రత్యేక అధికారిణి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తున్నట్లు తెలిపారు. ఈసర్వేలో మండల డీటీ ఆకుల రవి, గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్, పార్టీ టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, చిన్నాలకట్టయ్య, కమిటీ సభ్యులు కొనతం ప్రభాకర్, మహంకాళి సలీం, గండు అజయ్, పార్టీ కార్యదర్శి వల్లముల మురళీ, కుంచాల రమేష్, బండి వెంకన్న, కొలిపాక నారాయణ, అల్లపు రాములు, పరుపాటి రామన్నరెడ్డి, చిన్నాల వెంకన్న, కొమ్మనబోయిన ఐలయ్య, నద్దునూరి ప్రశాంత్, చెట్టబోయిన యాకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-పెద్దవంగర:

నేడు(శనివారం) నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీమార్గమే రాజ మార్గమన్నారు. చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా, న్యాయ వ్యవస్థ అందించిన ఈసువర్ణ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీలో ఇందిరమ్మ కమిటీ సర్వే..

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లోని 14వ వార్డ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే నిర్వహించారు. శుక్రవారం వార్డు ఇంచార్జ్ ఆఫీసర్ ప్రభాకర్, 14వార్డు ఇన్‌ఛార్జ్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్‌నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రెంటాల యాకయ్య, రాధిక, వినోద, వాంకుడోత్ వీరన్న, 14వ వార్డు యువజన నాయకుడు రెంటాల శ్రీను, మక్బుద్, జయమ్మ, పద్మ, వెంకటేష్, రమణ , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతీ అదృశ్యం.. కేసు నమోదు..

నవతెలంగాణ-గార్ల:



యువతీ అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్.జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన బొల్లం ఉష(23) వయసు కలిగిన యువతీ గురువారం రాత్రి ఇంట్లో పడుకొనగా ఉదయం 4 గంటలకు లేచి చూసే సరికి తన కూతురు ఉష ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో ఉష తల్లి బొల్లం లలిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి నారాయణబాబు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో నేడు శనివారం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని, చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు.

అన్నంపల్లి -దేవగిరిపట్నం తారు రోడ్డు నిర్మించాలి : సీపీఐ

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలంలోని అన్నం పల్లి నుండి దేవగిరిపట్నం వరకు కంకర రోడ్డు నిర్మించి సంవత్సరం దాటుతున్నా డాంబర్ రోడ్డు నిర్మించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని వెంటనే తారు రోడ్డు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ బృందంతో కలిసి ఆయన రోడ్డును పరిశీలించి నిరసన తెలిపి మాట్లాడారు. ఈ రోడ్డుపై ప్రజలు సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ముగ్గురు ప్రమాదాల బారీన పడ్డారని అన్నారు. కంకర రోడ్డుపై దుమ్ము లేవడం వల్ల ఇటు పంట చేనులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ములుగు జిల్లా అధికారులు మేలుకొని తారు రోడ్డును నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎండి మదర్, సుబ్బారెడ్డి, స్వామి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పులి జాడ కోసం ములుగు జిల్లా అడవుల్లో అన్వేషణ

- **కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్**

నవతెలంగాణ -తాడ్వాయి



పులి జాడ కోసం ములుగు జిల్లా తాడ్వాయి అడవుల్లో అన్వేషణ కొనసాగుతుంది. నిన్న పంబాపూర్ అటవీ ప్రాంతంలో పులి అడుగుజాడల లభించడంతో శుక్రవారం కాళేశ్వరం జోన్ పీసీసీఎఫ్ ప్రభాకర్, తాడ్వాయి అటవీశాఖ అధికారి కోట సత్తయ్య, సెక్షన్ ఆఫీసర్లు అసిఫ్ అహ్మద్, కుమారస్వామి, బీట్ ఆఫీసర్లు రామ్ ప్రసాద్, నరేష్ అటవీ సిబ్బంది అందరు కలిసి, ఒక టీం గా ఏర్పడి పంబాపూర్ అడవి నుండి 6, 7 కిలోమీటర్ల ఘట్టమైన అడవి ప్రాంతం లో (రాంపూర్ నార్త్) బీరెల్లి, అంకంపల్లి అటవీ ప్రాంతాలలో అన్వేషణ కొనసాగించారు. వాగులు, వొర్రెలు అన్ని ప్రాంతాలను అటవీశాఖ అధికారులు జల్లెడ పట్టారు. ఏ వైపు నుండి, ఎటువైపు సంచరించిందో క్షుణ్ణంగా పరిశీలించారు. పెద్దపులి అడవి ప్రాంతంలో తమకు అనువైన ప్రదేశా లను వెతుక్కుంటూ అడవంత తిరుగుతున్నారు. నిన్న గుర్తిం చిన పాద ముద్రల ఆధారంగా ఏ వైపు వెళ్లినట్టు అనే కోణం లో అన్వేషణ కొనసాగించారు. అడవిలో అనువైన ప్రదేశం లేకపోవడంతో స్థావరాలను మారుస్తున్నదని, అధికారులు భావిస్తున్నారు. పెద్దపులి సంచారం నేపథ్యంలో పీసీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లు కారుల అన్వేషణను నిత్యం మానిటరింగ్ చేస్తున్నారు. ఆనవాళ్లను ఆరా తీస్తున్నారు. కాగా పెద్ద పులికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టరాదని, పశువుల కాపర్లు, రైతులు అడవి ప్రాంతాలకు వెళ్ళరాదని జాగ్రత్తలు సూచించాలని కోరారు. ఒకవేళ వెళ్లాలిసిన పరిస్థితులు వస్తే మాస్కులు ధరించాలని సూచించారు. ఈ అన్వేషణలో పీసీసీఎఫ్ వెంట తాడ్వాయి అటవీశాఖ అధికారి కోట సత్తయ్య, ఫారెస్ట్ శిక్షణ అధికారులు, అసిఫ్ హైమద్, కుమారస్వామి, బీట్ ఆఫీసర్లు రాంప్రసాద్ నరేష్ ఫారెస్ట్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి క్రీడాకారుల ఎంపిక

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 27, 28, 29 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజు ఆధ్వర్యంలో అండర్ 20 విభాగంలో బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా నుండి మొత్తం 250మంది క్రీడాకారులు పాల్గొనగా బాలురు 22మంది, బాలికలు 22 మంది ఎంపికైనట్లు చైర్మన్ రాజు తెలిపారు. కబడ్డీ క్రీడా మైదానంలో కబడ్డీ ఆడుకునేందుకు మ్యాట్‌ను అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, బీర్తి పృధ్వీ, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తాడిచెర్ల ఓసీపీలో 55వ రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీఓ శుక్రవారం 55వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. డైరెక్టర్(ఓపీ), జీఎం వెంటకటేశ్వరరావు, జెన్కో సీఈ (బొగ్గు, వాణిజ్య) జీవన్ కుమార్ రక్షణ తనిఖీ బృందం సభ్యులు గణిని సందర్శించి రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. మైన్ సేఫ్టీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. కార్మికులకు రక్షణపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ లక్ష్యాలను సాధించాల్సి అవసరం ఉందన్నారు. ప్రమాద రహిత ఓపెన్‌కాస్ట్ మైన్ గా నిలిచేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. 2023 వార్షిక సంవత్సరానికి సేఫ్టీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. వారి వెంట జెన్కో జీఎం మోహన్ రావు, ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదర్, సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ మూర్తి మెన్ మేనేజర్ శ్రీ నివాస్,సెఫ్టి అధికారి సురేష్ బాబు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు 32 గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రమాదవశాత్తు 12 గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మహాదేవపూర్ మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... గొర్రెల కాపరి మొగిలి మధుకర్‌కు చెందిన 12 గొర్రెలు వరి పొలంలో గొలుసు వడ్లు బుక్కి మృత్యువాత పడ్డాయి. అలాగే మిగతా కాపర్ల గొర్లు కూడా మృత్యువాతపడ్డాయి. మొగిలి పర్వతాలు 4 గొర్రెలు, మొగిలి శ్రావణ్ 4 గొర్రెలు, మొగిలి సత్యన్న 5గొర్రెలు, సలుపాల పెద్ద రాజయ్య 4గొర్రెలు, మొగిలి అత్తరుశాల 3గొర్రెలు మొత్తం ఒకే గ్రామానికి చెందిన 32 గొర్రెలు చనిపోవడం పట్ల గొర్రె కాపర్ల కుటుంబంలో విషాదం నెలకొంది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించాలని గొర్రె కాపర్లు వేడుకుంటున్నారు.



మండలంలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలో శుక్రవారం ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు పాటించకున్నా, వాహనాల అనుమతి పత్రాలు లేకున్నా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్స్ మహేందర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల50వేల ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గం మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన గంగవేని శ్రీనివాస్‌కు రూ 2,50,000 ఎల్ఓసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేసి ఇప్పించారు. మంత్రి ఆస్పత్రి సహాయకులు శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కు అందజేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దు అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవా రం మండలంలోని కర్కపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు దేవిశెట్టి రాంనర్సింహారావు-సుమలత కూతురు నవ్య శ్రీ పుష్పాలం కరణ, కుమారుడు నాగేశ్వరరావు పంచెకట్టు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. మండల అధ్యక్షులు మోతే కర్ణకార్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, మాజీ ఉప సర్పంచ్ అనగాని మల్లేష్, నాయకులు ఏడేళ్లి మల్లారెడ్డి, నాగేశ్వర్‌రావు, రామకోటయ్య, యూత్ నాయకులు పొట్ల భరత్,పొట్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

- **సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి**
- **దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ**

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్ర సందర్శకులు కూడా వస్తారని, ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి వచ్చే ఏడాది(2025లో) పుష్కరాలు రానున్న నేపథ్యంలో, పుష్కరాల నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. సరస్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్‌బీ తదితరశాఖల అధికారులతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం తెలంగాణ సచివాలయం లోని తన పేషీలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. పుష్కరాలకు సంబంధించిన ఏర్పా ట్లపై అధికారులను పలు వివరాలు అధికారులను అడిగారు. గతంలో సరస్వతీ పుష్కరాలకు దాదాపు 30 వేల మంది పుష్కర స్నానం చేశారని, ఈసారి 50 వేలమందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నా మని మంత్రికి వివరించారు. ఆ మేరకు ఏర్పాట్లను చేయాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. అయితే, చిన్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి సురేఖ ప్రత్యేకంగా అడిగారు. మేలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలకు అధికారులు తమశాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. సందర్శకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రస్తుతం ఉన్నవారితో పాటు పుష్కరాలు జరిగే కాలపరిమితికి స్పెషల్‌గా కొంతమందిని నియమించాలని ఆదేశించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాల్లో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు తాత్కాలిక రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. 12 రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు పెట్టాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవపూర్, కాటారంలలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పని చేసి 12రోజులపాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలని అన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పనుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అడిషనల్ కమిషనర్ క ష?వేణి, అసిస్టెంట్ కమిషనర్ సునిత, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతి, తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ తాడ్వాయి మండలం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీని శుక్రవారం జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవారెడ్డి వ్యవహరించారు. నూతన మండల అధ్యక్షులుగా సుతారి పాపారావు, మండల ప్రధాన కార్యదర్శిగా అల్లం భాస్కర్, ఉపాధ్యక్షులుగా గుమ్మడి ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షులుగా కొమరం శ్రీష, కోశాధికారిగా గట్టి సురేందర్, మండల కార్యవర్గ సభ్యులుగా లకావత్ సురేష్, కోమల, చేల రాణి, హనుమంతు, సందీప్, రాజేష్, నరేష్, మరియు జిల్లా కౌన్సిలర్‌గా పులిసె సమ్మయ్య, ఆడిట్ కన్వీనర్‌గా సుధార రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఆర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ డీఏలను, పీఆర్సీని ప్రకటించాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం స్కేలు ప్రకటించాలన్నారు. ఎస్ఎస్ఏ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులుగా కొనసాగుతున్న వారికి పనికి తగిన వేదనం పెంచాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన యూటీఎఫ్ మండలాధ్యక్షులు సుతారి పాపారావు మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 15న జరిగే జిల్లా మహోత్సవాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయ బృందాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాల గ్రామపంచాయతీలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

- **కలెక్టర్‌కు, ఎంపీడీఓ కార్యాలయంలో వినతి**

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని లింగాల గ్రామపంచాయతీ ఎలక్షన్ బూత్‌ను ఏర్పాటు చేయాలని శుక్రవారం మాజీ ఎంపీటీసీలు ఊకె పోతురాజు, మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు, మాజీ సర్పంచ్ ఊకే మౌనిక, గ్రామ పెద్దలు ములుగు జిల్లా కలెక్టర్ కు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉన్న లింగాల గ్రామపంచాయతీలో ఎన్నికలకు పోలింగ్(స్టేషన్) బూత్ లేక గ్రామస్తులందరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో పోలింగ్ బూత్ ఉండేదని, 2002 -2003 సంవత్సరం నుండి లింగాలలో తీసేసి, "కొడిశెల" గ్రామంలో నిర్వహిస్తున్నారని ఇక్కడి నుంచి సుమారు 15 కిలోమీటర్లు దూరం వెళ్లి, ఆదివాసీలు ఓటును వినియోగించుకోలేక, అంతదూరం వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ పరిశీలించి, గతంలో (పూర్వం)వలె లింగాల గ్రామపంచాయతీలో పోలింగ్ బూత్ (స్టేషన్) ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజనులు కోరుకుంటున్నారు.

రాంబాబుకు మాల మహానాడు సన్మానం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా కన్నాయిగూడెంమండలం ఏటూరు గ్రామానికి చెందిన గోస్కుల రాంబాబును మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం సన్మానించారు. రాంబాబు ఈనెల 8న ఢిల్లీలో భారతీయదళిత సాహిత్య అకాడమీ వారి నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన మాల మహానాడు సంఘ నాయకులు రాంబాబును సన్మానించి సంఘం బలోపేతానికి కృషి చేస్తూ సామాజిక సేవలో రాణిస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాదారి రామయ్య వేల్పుల సమ్మక్క మాదారి రాంబాబు కాళ్ళ రామక ష? జూపాక అర్జున్ పేయ్యల రాకేష్ చిక్కుల వినోద్ గద్దల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

15న అరుణోదయ 50 వసంతాల సభ

నవతెలంగాణ- ములుగు

అరుణోదయ 50 వసంతాల సభ హైదరాబాదులో ఈనెల 15న నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని అరుణోదయ కళాకారులు బుల్లెట్ వెంకన్న పాల్ అధ్యక్షతన శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ పీడీఎస్‌యూ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడారు. 14, 15వ తేదీల్లో జరిగే సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు న్యూ డెమోక్రసీ పార్టీ కార్యదర్శి నున్న అప్పారావు, కవిత, సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న, భీమన్న, కొండన్న, అరుణ తదితరులు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్ఐ ప్రసాద్

నవతెలంగాణ-టేకుమట్ల

లగర్శిపల్లి గ్రామంలోని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డుపై గుంతలు పడి వర్షాల సమయంలో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతుండేవారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గోగికారి ప్రసాద్ శుక్రవారం గుంతలు పూడ్చడానికి ముందుకొచ్చారు. తక్షణమే ట్రాక్టరు, జేసీబీ ఓనర్లు దాసారపు భాస్కర్, నల్లవెల్లి మొండయ్య తో మాట్లాడి మొరం తెప్పించి గుంతలు పూడ్చివేశారు. అనంతరం గ్రామ ప్రజలు ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం, నల్లవెల్లి మొండయ్య, భీంపల్లి సదయ్య, దాసారపు భాస్కర్, లైసెట్టి కుమార్, మాధన మునిందర్, మద్దెల కుమార్ యాదవ్, దొడ్ల సదయ్య, పోసిని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



15, 16న మల్లికార్జున స్వామి జాతర

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఈనెల 15 16 రెండు రోజులపాటు జరగనున్న సందర్భంగా బెగ్లూర్ కార్యదర్శి దామోదర్‌కు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు శుక్రవారం అందజేశారు. జాతరకు అన్ని విధాల సహకరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. శ్రీ మల్లికార్జున స్వామీ ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు, ఉన్నారు.



అస్వస్థకు గురైన విద్యార్థినికి డీఎంహెచ్ఓ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

రామన్నగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ, సీఎం కప్ క్రీడల్లో అస్వస్థతకు గురై వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న గగ్గూరి గోపిక విద్యార్థినిని శుక్రవారం డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్ గోపాలరావు పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మెరుగైన చికిత్సను అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ,డాక్టర్లను, వైద్య సిబ్బందిని కోరారు.

ఆడబిడ్డకు అండగా అయిలీ మారుతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆడబిడ్డకు అండగా నిలిచి జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి గొప్ప మనసు చాటుకున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెం దిన మాట్ల లక్ష్మి నిరుపేద కుటుంబం భూపాలపల్లి లోని అంబేద్కర్ బొమ్మ దగ్గర పండ్ల షాప్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. దురదృష్టవశాత్తు ఇటీ వల తన కూతురు ఆకాంక్షకి లివర్, ఊపిరితిత్తులు చెడిపోవడంతో హైదరా బాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్చారు. ఆకాంక్ష వైద్యానికి చాలా ఖర్చవు తుందని డాక్టర్లు చెప్పడంతో బిక్కు బిక్కుమంటూ దాతలు కోసం ఎదురుచూ స్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కూ తురు వైద్యానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.



ఏపీజీవీబీ ఇకపై తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్

- **పస్రా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ డి రాజ్‌కుమార్**

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆంధ్ర ప్రేదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనవరి 1 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరుతో ఖాతాదారులకు సేవలు అందించనున్నట్లు పస్రా బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ డి రాజకుమార్ తెలిపారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో ఏపీజీవీబీ పస్రా బ్రాంచ్ ఆధ్వర్యంలో పర్లపల్లె గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు కళాజాత బృందం ద్వారా ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్యాంకు అందించే పలు రకాల రుణాల సైబర్ నేరలపై, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. బ్రాంచ్ మేనేజర్ డిరాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ... ప్రతి ఖాతాదారుడు ఏపీజీవీబీ అందించే సేవలు ఉపయోగించుకోవాలన్నారు. రాష్టంలో ఏపీజీవీబీ శాఖలు అన్ని 1 జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నాయన్నారు. డిసెంబర్ చివరి నాలుగు రోజులు ఖాతాలు పనిచేయవన్నారు. ఈ సదస్సులో కళాజాత బృందం బ్యాంకు మిత్రలు సంతోష్, దేవేందర్,ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాల లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సికిల్ సెల్ వ్యాధి గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, మెన్ స్ట్రాల్ హైజీన్, వ్యక్తి గత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి వివరించినట్లు డాక్టర్ సుస్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

- **ఇద్దరికి గాయాలు**

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం స్థానికంగా ఉన్న ఓ బిర్యాని సెంటర్‌లో పనిచే స్తున్న శివ అనే వ్యక్తి, వెంకటాపురం మండలం వెళుర్లపల్లి గ్రామానికి చెందిన కడారి అనిల్ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా క్షతగాత్రులను ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం డిసెంబర్ 14, 2024

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



దశాబ్దకాలంగా అపరిష్కృతంగాఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో భోజన విరామ సమయంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు, నోషనల్ సర్వీస్ సాధన, పీజీటిలకు జీఎల్అప్ గ్రేడేషన్, కారుణ్య నియామకాలను చేపట్టాలని, హెల్త్ కార్డు మంజూరు చేయాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పీ. శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు భవాని, శ్రీశైలం, సుమన్, రాజప్రభు, కళ్యాణ్‌కుమార్, నరసింహారెడ్డి నాగమణి, శార్వాణి, రాజేశ్వరి, సతీష్‌కుమార్, భాస్కర్, కల్పన, సునీత, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-వరంగల్

ఖిలా వరంగల్ మండలం, మిడిల్ ఫోర్ట్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 34మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా ఒకరోజు జిల్లా కలెక్టర్ గా జీయనాజ్ , డీఈవోగా చాందిని, డీవైఈవోగా రష్మిత్ , ఎంఈవోగా అఫీషా , ప్రధానోపాధ్యాయురాలిగా అంజలిలు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నిరంతరం విజ్ఞానార్జనకు కృషి చేయాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని, కష్టపడి చదవాలన్నారు. సమావేశంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, కొమురయ్య, గుండు వేణు, కుమార స్వామి, రాములు, వేముల నరేష్, సౌభాగ్య, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



వాహన మరమత్తుల ఆప్ రూపొందించండి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వాహన మరమత్తులలో జాప్యనివారణకు ప్రత్యేక ఆప్(అప్లికేషన్) రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాలసముద్రంలో మహానగర పాలక సంస్థ నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయి లో ఆకస్మికంగా తనిఖీ చేసి వాహన మరమ్మతుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వ హించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమగ్ర చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగాలంటే రవాణా వ్యవస్థ సక్రమంగా జరగాలని మర మ్మత్తుల కోసం షెడ్‌కు వచ్చే వాహనాలకు సంబంధించిన అనుమతులు వెంటనే తీసుకోవాలని మర మ్మత్తుల నిర్వహణకు సంబంధించిన కాంట్రాక్టర్ స్పందించకుంటే నోటీసు అందజేసి ఇతర కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేసుకోవా లని వాహనాలకు వాటర్ సర్వీసింగ్ కొరకు షెడ్ లో సంబంధిత వ్యవస్థను ఏర్పాటు చేయాలని షెడ్ లో నిల్వ ఉన్న స్క్రాప్ ను వెంటనే తొలగించాలని ఇందుకోసం టెండర్ పిలవాలని చెత్త సేకరణ తరలింపు వాహనాలకు ట్రాకింగ్ సిస్టం ను అమర్చి నూతనంగా ఏర్పాటు చేయబోయే ఆప్ కు అను సంధానం తో పాటు వాహనాల డ్రైవర్ ల మొబైల్ నంబర్ లను లింక్ చేయాలని నూతనం గా తయా రు చేసే ఆప్ యందు వాహనం మరమ్మత్తు కు రాగానే సంబంధిత వివరాల నమోదుతో పాటు అన్ని అంశాలు పొందుపరచేలా రూపొందించాలని షెడ్ లో పని చేసే సిబ్బంది కోసం టాయిలెట్ బ్లాక్‌లను ఏర్పాటు చేయాలని వాహన మరమ్మత్తులు నిర్వహించే మెకానిక్‌లకు డ్రెస్‌కోడ్‌తో పాటు రక్షణ కోసం రక్షణ కవచాలు హెల్మెట్‌లు అందజేయాలని వాహన మరమ్మత్తుల స్థితిగతులను ప్రతివారం సీఎంహెచ్‌ఓ ఎస్ఈలు పర్యవేక్షించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్,ఈఈ మహేందర్ సంతోష్ బాబు, డిఈ శివానంద్, ఏఈలు సంతోష్, ఫణి కుమార్ పాల్గొన్నారు.



జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన 'కొండేటి'

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి త్వరగా పరిష్క రించాలని ఎస్సీ కమిషన్‌ను కలిసినట్లు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎస్సీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాజేందర్‌ను కొండేటి శ్రీధర్, ఏపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వివిధ వర్గాలచే ఇబ్బందులు ఎదుర్కుంటున్న ఎస్సీలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈ కేవైసీ సిలిండర్ తనిఖీ చేయించుకోవాలి

హెచ్.పీ గ్యాస్ మేనేజర్ గంగాధర రాజు

నవతెలంగాణ-చిట్యాల



హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ సిలిండర్ తనిఖీ తప్పనిసరిగా చేయించు కోవాలని హెచ్.పీ గ్యాస్ చిట్యాల మేనేజర్ గంగా ధర రాజు తెలిపారు. శు క్రవారం స్థానిక విలేక రులతో ఆయన మాటా డుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హెచ్పీసీఎల్ అధికారుల ఆదేశం ప్రకారం ప్రతి హెచ్.పీ గ్యాస్ వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ను బుక్ చేసుకున్న తర్వాత మీ యొక్క రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు నాలుగు అంకెల ఓటిపి డెలివరీ బాయ్ కి చెప్పి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కేవైసీ భద్రతనికి వారితో చేయించుకోవాలని తెలిపారు. భద్రతా తనిఖీల కోసం మా డెలివరీ బాయ్ గాని మెకానిక్ గాని మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు తప్పనిసరిగా భద్రతానికి చేయించుకుని నిరంతరం గ్యాస్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా మా సిబ్బంది మీ వద్దకు వచ్చినప్పుడు వారికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఓటీపీలు చెప్పకుండా ఎలాంటి భద్రత తనిఖీలు చేపట్టకుండా వినియోగదారులు ఉంటే తరువాత హెచ్పిసిఎల్ వారు తీసుకుని బాధ్యతకు పౌర సరఫరాల శాఖ కుతమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గ్యాస్ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్యాస్ మేనేజర్ గంగాధర రాజు వినియోదారుల్ని కోరారు.

కంకర వేశారు..'తారు' మరిచారు

రోడ్డుపై కంకరతో వాహనచోదకుల ఇబ్బందులు

పట్టించుకోని పాలకులు, అధికారులు...

నవతెలంగాణ-చెన్నారావుపేట



చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేట గ్రామం నుంచి గొల్లపల్లి మీదుగా కోరంకుంటతండా వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తామని అప్పటి మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు కలిసి ఆర్భాటంగా 2023 జూన్ 09న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి ఎస్.టి.ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి 1కోటి80లక్షల రూపాయల అంచనాతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఏడాదిన్నర అవుతుందన్నా పనులు పూర్తి కావడంలేదని గ్రామస్తులు, వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత ప్రభుత్వం చేపట్టిన పనులకు మోక్షం ఎప్పుడు కలుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కంకర రోడ్డుపై నుంచి వెళ్లేందుకు వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణం నరక ప్రాయంగా ఉంది



కంకర తేలివున్న రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరక ప్రాయంగ ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. ఈ కంకర రోడ్డుపై ప్రయాణిస్తే తరుచూగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రోడ్డుపై బీటి వేసి సమస్యను పరిష్కరించాలి.

గోస్కుల రాజు (గొల్లపల్లె గ్రామస్తుడు)

సమిష్టిగా పరకాల నియోజకవర్గ అభివృద్ధి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, పి.ప్రావీణ్యలతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సమా వేశంలో రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లా డుతూ జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్ర మాలను మెప్మా సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచేందుకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీఫామ్ ఏర్పాటు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు సముచితస్థానం కల్పించడంలో భాగంగా డైరీఫామ్ ఏర్పాటుకు దిశానిర్దేశం చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ భూములను గుర్తించేందుకు తహసీల్దార్లను ఆదేశించాలని కలెక్టర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకుగానూ చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేసేందుకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారీగా 500మందిని ఎంపిక చేసి నివేదికలను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ మండలాల వారిగా డైరీ అభివృద్ధికి ఇంట్లో ఉపాధి అవకాశాలు పెంపొందించుటకు జిల్లాలో పాడి గేదల నివేదికలను సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ , వరంగల్, హనుమకొండ డిఆర్ డిఓపిడిలు కౌసల్యాదేవి, ఎం శ్రీనివాస్, ఎల్‌డిఎం రాజు, శ్రీనివాసులు, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల కొనుగోలుకు నగదు బదిలీ అమలు చేయాలి

ఈ నెల 19న హైదరాబాద్ ఇందిరా పార్కు ఎదుట ధర్నా

నవతెలంగాణ-నర్సంపేట



గొర్రెలు మేకల కొనుగోలుకు నగదు బదిలీని అమలు చేయాలని, గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించానే డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 19న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గురిజాల, లక్నెపెల్లి, రాజపల్లి, ముగ్ధుపురం గ్రామాలలో నిర్వహించిన సమావేశంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. కరపత్రాలను గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్షులకు అందజేశారు. ముగ్ధుంపురం గ్రామంలో శ్రీ బీరన్న గొర్రెల పెంపకందారుల సొసైటీ సమా వేశంలో మధుకర్ మాట్లాడారు. గొల్లకురుమల, గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల ఖాతాలో రూ. 2 లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని విమర్శించారు. ఎన్నికల్లో గొల్లకురుమల ఓట్లను దండుకొని ఆచరణలో అమలు చేయకుండా దగా చేసిందని దుయ్యపట్టారు. రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తుందని ఆశతో డీడీలు పేరిట భాగస్వామ్య నిధిని చెల్లించారని అయినా అప్పటి ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు చెల్లించిన లబ్దిదారులకు దారికి గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి రాగానే డీడీలను తిరిగి ఇచ్చేసి చేతులు దులుపేసుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నగదు బదిలీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.డిమాండ్ల సాధన కోసం ఈ నెల 19న ఇందిరా పార్క్ ఎదుట ధర్నాకు గొల్లకురుమలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ బీరన్న గొర్రెలు,మేకల పెంపకందార్ల సొసైటీ సభ్యులు కుల పెద్ద బాల కొమురయ్య మరియు రాజ్ కుమార్, కొమ్మశివ ఎగ్గడి రవి, కుండే రాజ్‌కుమార్, కొమ్మ కటయ్య, పైడిపల్లి బాలరాజు, కొమ్మ కుమార స్వామి, కొమ్మ చంద్రమౌళి , కొమ్మ రాజ్ కుమార్, కొమ్మరాజు పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారం వైపు నడవాలి

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనంజయ

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీసీలు రాజ్యాధికారం వైపు నడవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా సమావేశం శుక్రవారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ధనుంజయనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా వెనుకబడిపోయారని, రాజ్యాధికారంలో తమ వాటా సాధించుకునేందుకు సిద్ధం కావాలన్నాన్నారు. బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరగాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో కులగనన, జనగణన చేపట్టి బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు స్థానిక సంస్థలు అసెంబ్లీ పార్లమెంటు స్థానాలలో సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు శాతం ఉన్న అగ్రకులాల వారికి ఏ ప్రాతిపాదికన 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. అగ్రకులాలపై ఉన్న ప్రేమ హిందూమతంలోని బీసీ కులాలపై బిజెపికి, ప్రధాని మోడీకి లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. బీసీలను ఓట్లేసేవారిగా మాత్రమే బిజెపి చూస్తుందన్నారు. బిజెపితో సహా ఇతర అగ్రకుల పార్టీల కపటనీతిని బీసీలందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిలు చింతకింది కుమారస్వామి, నేదునూరి రాజమౌళి నాయకులు మోటం కుమారస్వామి, చీకటి ప్రకాష్, వెంకన్న, నరేష్, మహిపాల్, సౌందర్య, లక్ష్మి, రజిని, సాంబయ్య, సువర్ణ పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

నవతెలంగాణ-వరంగల్



ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులకు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ దిశా నిర్దేశం చేసారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు మార్చిలో నిర్వహించబోయే థియరీ వార్షిక పరీక్షా కేంద్రాలను, ఆయా కేంద్రాల్లో వస తులను పరిశీలించారు. శుక్రవారం వరంగల్ పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలలను పరీక్షా కేంద్రాలను సంద ర్శించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండా లని, పరీక్షల సందర్భంలో ట్రాఫిక్ తదితర సమస్యలు లేకుండా పరీక్షా కేంద్రాల్లో పార్కింగ్‌కు సైతం తగు ఏర్పాట్లుండాలని అన్నారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తిస్థాయి దిశానిర్దేశం చేసారు. కళాశాలల్లో ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, అంతర్గత పరీక్షల తీరుతెన్నుల ను పరిశీలించారు. పరీక్షల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని ప్రిన్సి పాల్స్ తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశిం చారు. ఈ సందర్శనలో కార్యాలయ సిబ్బంది సందీప్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-2 పరీక్షల నిర్వహణకు జిల్లాలో 9 కేంద్రాలు

2195మంది అభ్యర్థులు

అధికారులు.. సిబ్బందికి శిక్షణ పూర్తి

టీజీపీఎస్సి వెబ్ సైట్‌లో

అందుబాటులో అభ్యర్థుల హాల్ టికెట్లు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం 09 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసిందనీ,2195 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేసి ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచిందనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు కలెక్టర్ దివాకర టిఎస్. నేత త్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ అందించారు. ఏర్పాట్లు పూర్తి. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 09 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 2195 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 55 మంది దివ్యంగులు అందులో 6 స్క్రైబ్స్ ఉన్నారు. డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారు. తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ నియర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ బండారుపల్లి, జీవంతరావుపల్లి ములుగు, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నియర్ మహర్షి క్యాంపస్ ములుగు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గట్టమ్మటెంపుల్ దగ్గర ప్రేమ్ నగర్ ములుగు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జిల్లా ఏరియా ఆసుపత్రి ఎదురుగా ములుగు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ డిసిసి బ్యాంక్ ప్రక్కన ములుగు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్, డి ఆర్ డిఏ ఆఫీస్ దగ్గర జాకారం, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ములుగు, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ డిఎల్ఆర్ గార్డెన్ దగ్గర ములుగు, సదానందం హైస్కూల్ నియర్ బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర ములుగు.

అభ్యర్థులకు సూచనలు..

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షుఉస్ వేసుకోవద్దు. సెల్‌ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు.బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలి. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదు.

గంట ముందే చేరుకోవాలి

గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీ పీఎస్ సి నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే సౌకర్యాలు కల్పించామన్నారు.

రాష్ట్రంలో పరిపాలన అంతా అస్తవ్యస్తం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతానికి కాంగ్రెసు పార్టీ పరిపాలన అంత అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపట్టినుండి కీలకమైన హెూం శాఖ,గిరిజన శాఖ,విద్యా శాఖ, ఇంకా అనేక శాఖలకు మంత్రులు లేకపోవడం అటు అధికారుల్లో,ఇటు ప్రజల సైతం అయోమయానికి గురవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనలో గాని మంత్రి మండలి లో గాని హెూం మంత్రిత్వ శాఖ చాలా కీలకం అని రాష్ట్రంలో శాంతి భద్రతలు, పోలీసు వ్యవస్థలో పనితీరులో హెూం మంత్రిత్వ శాఖ చాలా కీలకం అని అలాంటి హెూం మంత్రిత్వ శాఖ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం నుండి హెూం మినిష్టర్ లేకపోవడం విడ్డూరం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాకుండా బహుశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏడాది కాలంగా హెూం మంత్రి లేకపోవడం ఇదే మొదటి సారి కావచ్చు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్యంగా నీళ్లు, నిధులు,నియామకాలు అనే ద కృథంతో అనే భావన కలుగుతుంది అలాంటి రాష్ట్రంలో విద్యా శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సంవత్సర కాలంగా విద్యా శాఖ మంత్రి లేకపోవడం దారుణం అని ఒకవైపు నిరుద్యోగులు ఆందోళనలో,గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు,స్కూల్ లో విద్యార్థులు,ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమతం అవుతుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మీద అటు ప్రజల్లో,విద్యార్థుల్లో,ఉపాధ్యాయులు,అనేక వర్గాల్లో నమ్మకం సన్నగిల్లుతోంది అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం మరొక ముఖ్యమైన శాఖ ఐన అయినా గిరిజన సంక్షేమ శాఖ కి కూడా ఇంతవరకు మంత్రి లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి గిరిజనుల మీద ఉన్న సవతి తల్లి ప్రేమకి నిదర్శనం అని పక్క రాష్ట్రం అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండే గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధికి కోసం గుమ్మడి సంధ్యారాణి మంత్రిగా నియమించారు అని గుర్తు చేశారు. మన తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో దాదాపుగా 9.34శాతంగా ఉన్న గిరిజన జనాభాకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం విడ్డూరం అని,గత భారాస ప్రభుత్వ హయంలో ముఖ్య మంత్రి కేసిర్ గారు గిరిజనుల అభివ ద్ధి,ఆత్మగౌరవం కోసం తండాలను,గుడాలను ప్రత్యేక పంచాయితీలు గా చేసి వారి అభివ ద్ధి కోసం విప్లవాత్మక మార్పులు చేసి,వారి అభివ ద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి గిరిజనుల మీద వారి అభివ ద్ధి మీద చిత్తశుద్ధి లేదు అని మంత్రి వర్గ కూర్పులో గిరిజన సంక్షేమ శాఖ కి మంత్రి లేకపోవడం గిరిజనుల అభివ ద్ధి కుంటూ పడుతుంది అని కేంద్ర ప్రభుత్వం నుండి ఐటీడీఏ లకి వచ్చే అటువంటి నిధులో జాప్యం జరిగి గిరిజనులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం హెూం మంత్రిని, విద్యా శాఖ మంత్రిని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని, ఇంకా మంత్రి వర్గంలో ఏఏ శాఖలకు ప్రాతినిధ్యం లేదో ఆఅ శాఖలకు మంత్రులను కేటాయించి ప్రజలకు,అధికారులకు పరిపాలన సౌలభ్యం కలిగించాలని కోరారు.

డ్రమ్ సీడర్ తో అధిక దిగుబడి
మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి
నవతెలంగాణ-పెద్దవంగర:



డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేయడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టు తండాకు చెందిన జాటోతు వాసు నాయక్ డ్రమ్ సీడర్ పద్ధతిలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేయగా, ఆయన వ్యవసాయ క్షేత్రాన్ని ఏవో సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గడల రవి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
నవతెలంగాణ - కురవి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు బుక్క వీరన్న స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. లిటిల్ టీచర్ కాన్సెప్ట్‌ను విద్యార్థులలో డెవలప్ చేయాలని సూచించారు. గత సంవత్సరం పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణత ఉందని ఈ సంవత్సరం 100శాతం ఉండాలన్నారు. ఈ సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు బాసరలో ట్రిబుల్ ఐటీ, టీఎస్ ఆర్జేసీలలో ఎంపిక కావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.వహీద్ నాగులపాటి నాగయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు బాజే సైదులు, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు, స్టాఫ్ సెక్రటరీ దైద వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయాల్సిందే
ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య
నవతెలంగాణ-బయ్యారం:



విభజన చట్ట హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయాల్సిందేనని బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఎందుకు సాధ్యం కాదని ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదని రాతపూర్వక సమాధానంలో పేర్కొన్నాడని, ఇది అత్యంత హాస్యాస్పదమైనదని, విభజన చట్టంలో పొందుపరిచిన నాడు ముడి ఖనిజ నిల్వల ప్రస్తావనే రాలేదని తెలిపారు. ఉక్కు పరిశ్రమ స్థాపనకు ఖనిజ నిల్వలకు సంబంధం లేదని, ఖనిజం వుంటేనే ఉక్కు పరిశ్రమ పెట్టాలనే నిబంధన ఏమీ లేదని, విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎలాంటి ముడి ఖనిజాన్ని కేటాయించలేదని పేర్కొన్నారు. ఇలాగే కుంటి సాకులు చెబుతూ ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకుండా తప్పించుకుంటే బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

సీఎం కప్ జిల్లా స్థాయికి వివేకావర్ధిని హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని శ్రీవివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో కోకో విభాగంలో పాఠశాలకు చెందిన బి.అనిరుద్, వి.భరత్, వి.నగేష్, కె.ప్రణయ్, హర్షిత్, వి.అజయ్‌లు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు యాకాంతంగౌడ్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, పీఈటీలు డి.లక్ష్మణ్, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ హామీలు అమలు చేయాలి
టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరాండం
నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బలాష్టి రమేష్, పులిచింతల విష్ణువర్దన్ డిమాండ్‌లు చేశారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, సోమ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్ వివిధ మండలాల బాధ్యులు, ఘనపురం భిక్షపతి, ఎస్.రామలింగారెడ్డి, వై.యాకయ్యలు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలలో నిర్మల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ
నవతెలంగాణ-గార్ల:

మండలం లోని మర్రిగూడెం మినీ గ్రౌండ్ లో నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో నిర్మల స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జీన్సి, వైస్ ప్రిన్సిపాల్ జర్లస్, కరస్పాండెంట్ మేర్సీ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తోనే ప్రభుత్వం నిర్వహించిందని చెప్పారు. ఈకార్యక్రమంలో సిస్టర్స్ కొచ్చు తెరిసా, జీనా, లిస్సీ, పీఈటీ శేఖర్, పవన్, ఉపాధ్యాయులు నరేష్, రవి, ప్రవీణ్, జోబి, శ్రీనివాస్, శివకృష్ణ, సురేందర్, నాగమల, సరిత, శిరోమణి, కళ్యాణి, కరుణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు శ్రీకాంత్‌గౌడ్‌కు కేసీఆర్ ఆశీస్సులు
నవతెలంగాణ-ఇనుగుర్తి



తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు, విద్యార్థి ఉద్యమాన్ని నడిపించిన ఉద్యమకారుడు మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన డాక్టర్ నల్లమాస శ్రీకాంత్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో తనను కలిసిన శ్రీకాంత్ గౌడ్‌కు కెసిఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి ఆశీస్సులు ఇచ్చారు.

వరి వెదజల్లే పద్ధతిలో రైతులకు లాభాలు
నవతెలంగాణ-గార్ల:

వరి పంటలో నాటు అవసరం లేకుండా నేరుగా విత్తనాలు వెద జల్లే పద్ధతి ద్వారా రైతులకు అనేక రకాలుగా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. మండలంలోని శేరిపురం గ్రామం లో వెదజల్లే పద్ధతి లో ఓ రైతు పండిస్తున్న నారుమడి ని శుక్రవారం రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదజల్లే పద్ధతి వలన రైతు లకు లాభదాయకమని, రైతులకు పెట్టుబడి ఆదా అవుతుందని, నాటు కూలీలు అవసరం లేకుండానే ఎకరానికి రూ.6 వేల రూ.8 వేల వరకు పెట్టుబడి ఆదా అవుతుందని చెప్పారు. రైతులు సలహాలు, సూచనలు కొరకు వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు..రైతులు జి.వెంకన్న, గోవింద్, సమ్మయ్య, కిషన్ తదితరులు ఉన్నారు.

పుస్తక పఠనం ఒక కళ: హెచ్ఎం అనంతరావు
నవతెలంగాణ- మరిపెడ



పుస్తక పఠనం ఒక కళ అని, ఎన్ని పుస్తకాలు చదివామన్నది ముఖ్యం కాదని, ఎంత బాగా చదివామని కాదని ఎంత లోతుగా అధ్యయనం చేశామన్నది ముఖ్యమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. శనివారం పాఠశాలలో గ్రంథాలయం కొరకు ఒక గదిని ఆధునీకరించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి స్నేహితుడని, పుస్తకాలను చదివి జీర్ణించుకొని ఆజ్ఞానంతో నిజ జీవిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులలో పఠనాశక్తి మెరుగుదలకు అందరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయంఇన్‌ఛార్జ్‌లు సుధ, మంజుశ్రీలు, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవులా, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న ప్రకాష్, లెనిన్, ప్రసాద రావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలుకై అధికారుల నియామకం
కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
నవతెలంగాణ-మహబూబాబాద్

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని సమగ్రవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక అధికారులు నియమించినట్లు సర్వే కోసం (113) మంది సూపర్వైజర్లు, (547) మంది సిబ్బంది నీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేస్తున్న సర్వే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఈదరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించుటకు వారికి సంబంధిత లాగిన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలు, వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన కార్యక్రమాన్ని ఖచ్చితమైన సమాచారం సేకరించి పూర్తిచేయాలన్నారు.సర్వే చేస్తున్న క్రమంలో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, గ్రామ, పట్టణ, వార్డు స్థాయిలో చేస్తున్న సర్వే వివరాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో గృహ నిర్మాణ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి
డీఎంజేయూ ఆధ్వర్యంలో కలెక్టర్, డీపీఆర్‌లకు వినతి
నవతెలంగాణ-మహబూబాబాద్



డిజిటల్ మీడియా జర్నలిస్టులకు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్‌లు అన్నారు. శుక్రవారం డీఎంజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్‌లు మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని ఆవేదన చెందారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్నారని గుర్తు చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ పనిచేస్తుందన్నారు. ఐక్యత, ఆచరణ నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాలలో డిజిటల్ మీడియా ముందుకు పోతుందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పైన తెలిపిన, తదితర డిమాండ్ల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కృషి చేస్తుందని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీఎంజేయూ జిల్లా సీనియర్ నాయకులు కల్లూరు ప్రభాకర్, పోరండ్ల లక్ష్మయ్య, బండారి పవన్, మాదాసి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ముందడుగు: అదనపు కలెక్టర్
నవతెలంగాణ-మహబూబాబాద్



సమాజంలో పిల్లలు విద్యాలయంలో ఉండాలని ఉన్నత విద్యారంగంతోనే భావిభారత విద్యార్థులు భవిష్యత్తులో ముందడుగు వేయగలుగుతారని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం జిల్లా కలక్టరేట్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని 10వ తరగతి విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను నియోగపరుచుకోవాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ టోప్పో అన్నారు. కార్యక్రమ రూపకర్త సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్, వి .ఎలియా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ ఉత్సవాలను జయప్రదం చేయాలి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు



నవతెలంగాణ-చిన్నగూడూరు

ఈ నెల 26న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99 వ ఆవిర్భావ ఉత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో శుక్రవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అసమానతలు లేని దేశ నిర్మాణమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పనిచేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న పార్టీ సిపిఐ అని అన్నారు. హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం సీపీఐ సొంతమని అన్నారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, లోకల్ బాడీ ఎన్నికల్లో పదవుల కోసం పార్టీ మారే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని, అందుకోసం గ్రామ గ్రామంలో తిరిగి పార్టీ ప్రచారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, దొంతి స్టాలిన్, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన మెనూ చార్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలి
నవతెలంగాణ-గార్ల:

సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం నూతన మెనూ చార్టును ప్రవేశ పెడుతుందని ఈ చార్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయడానికి వసతి గృహ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీవో జె.హరిప్రసాద్ అన్నారు. సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం ప్రారంభించనున్న నూతన మెనూ చార్ట్‌లో భాగంగా స్థానిక బాలికలు, బాలుర, బీసీ వసతి గృహాలను, గిరిజన ఆశ్రమ పాఠశాలలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయా వసతి గృహాల డైనింగ్ హాల్ లను, మరుగుదొడ్లు, వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎ.కిషన్‌నాయక్, హెచ్ఎం జోగయ్య, వసతి గృహ అధికారులు రాధికా, హిమబిందు తదితరులు ఉన్నారు.



నాణ్యమైన వైద్య సేవలందించాలి
వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్
నవతెలంగాణ-మహబూబాబాద్



జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వంద శాతం నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ జి మురళీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూఅన్ని జాతీయ కార్యక్రమంలో భాగంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, చైల్డ్ హెల్త్ ఇమ్యూ నైజేషన్, అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం, నేషనల్ మలేరియా ప్రోగ్రాం, నేషనల్ టిబెర్క్యూలోసిస్ కంట్రోల్ ప్రోగ్రాం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, లెప్రసీ, ప్రోగ్రాములపై సమీక్షించారు. అన్ని జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని వైద్యాధికారులతో అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డీడీఎం సోమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

డైట్ కాస్మోటిక్ పెంపు కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి
నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లావ్యాప్తంగా అన్ని వసతి గృహాలలో నేడు(శనివారం) జరిగే 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు, కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు సర్వం సిద్ధం చేశామని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అధికారులు, సంబంధిత సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు, అందులో భాగంగానే శుక్రవారం అధికారులందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు.

కుష్టు రహిత సమాజానికి కృషి చేయాలి
వైద్యాధికారి మానస
నవతెలంగాణ-పెద్దవంగర:



కుష్టు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తొర్రూరు వైద్యాధికారి మానస, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లిలో ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే నిర్వహించి, వ్యాధిగ్రస్తులను గుర్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీహెచ్ఎస్ సుందరి, పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్ కుమార్, సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, ఎఎన్ఎం బాబు, ఆశా కార్యకర్తలు రజిత, పుష్ప, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ధరణి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక
నవతెలంగాణ-మహబూబాబాద్

ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కో-ఆర్డినేటర్ పూసపాటి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ధరణి ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కురవి మండలం ధరణి ఎఫ్‌టీఎస్ అయినాల ఉపేందర్ కార్యదర్శిగా, చిన్న గూడూరు మండల ఎఫ్‌టీఎస్ కానుగంటి వినయ్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ధరణి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అయ్యప్ప దేవాలయంలో.. మహా అన్నదానం
నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న మనువడు మారినేని మన్విత్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ లో మహా అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదానం ట్రస్ట్ చైర్మన్ గద్దె రవి మాట్లాడుతూ మారినేని వెంకన్న అన్నదానం ట్రస్ట్ కోసం రూ.54వేలు విరాళం ఇచ్చారని తన మనవని పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాముల కోసం రూ.పదివేలు సమర్పించి మహా అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు చిట్యాల జనార్థన్, వేణుమాధవ్ టీఆర్ఎస్ నాయకులు మారినేని రఘు, మారినేని వెంకన్న కళావతి, మారినేని కిరణ్ కుమార్ ప్రియాంకలు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో పీఎస్ఆర్ విద్యార్థుల ఎంపిక
నవతెలంగాణ- తొర్రూర్ రూరల్ /తొర్రూర్



గత మూడు రోజులుగా తొర్రూరు పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న పీఎస్ఆర్ పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆపాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం సోమేశ్వరరావు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీనా రాజి, పీఈటీ సోమన్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎన్‌టీవీఎస్ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి
నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ 12 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసధర్భంగా ఎన్‌టీవీఎస్ దశాబ్ది ఉత్సవాలను మానుకోట జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ లో ఈనెల 16న సోమవారం నాడు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామాయణనాయక్ తెలిపారు. ఈసందర్భంగా స్థానిక జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌టీవీఎస్ దశాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ తిరుపతి, విజయ్ కుమార్, బీపీఓ రమేష్, అసిస్టెంట్ ప్రొపెసర్ సుందర్‌నాయక్, రవీందర్ ఎన్‌టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు ధరంసోత్ వీరేశ్, ధారవత్ సుభాష్ నాయక్‌లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి
నవతెలంగాణ-గార్ల:



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారం లోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌కు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి వీరభద్రం, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్, మంగీలాల్, మాలో మాన్య, గొళ్ళ మాధవరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ..
నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధరావత్ దేవేందర్ ఇటీవల అనారోగ్య సమస్యలతో, భూక్యా సీతారం నాయక్ బ్రెయిన్ స్ట్రోక్, మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి అమ్మమ్మ భూతం గీతలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురవి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఔదార్యం
రూ.20 వేలు ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ -కురవి



మీడియా కథనాల ద్వారా తల్లి తండ్రులు చనిపోయి ఆర్థికంగా ఏమి లేక అమ్మమ్మ దగ్గర ఉంటున్న చిన్నారుల బాధ తెలుసుకున్న కురవి పోలీస్ సిబ్బంది అందరు కలిసి రూ.పదివేలు ఆర్థిక సాయంగా, ఎస్సై సతీష్ రూ.పదివేలు సాయం అందించడంతో మొత్తం కలిపి రూ.20 వేలను వారి బ్యాంకు అకౌంట్స్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బలపాల గ్రామం చిన్నారుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారికీ ధైర్యం చెప్పి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్స్, ఫ్రూట్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రంలో ఎఎస్ఐ.సదయ్య, వెంకన్న, హెచ్‌సీ వెంకటయ్య, పీసీ బద్రు, రమేష్, కాశీరం, యాకేష్, డబ్ల్యూపీసీ, శ్రావణి గ్రామపెద్దలు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శనివారం డిసెంబర్ 14, 2024

లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ సంచాలకులు తుల రవి

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల(ఎస్సి) కుటంబాలకు షెడ్యూల్డ్ కులాల(ఎస్సి) కుటంబాల ఉపాధి కోసం మినిడైరి పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా సబ్సిడీపై 2 పాడిగేదెలు ఇచ్చుటకు లబ్ది దారుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ సంచాలకులు తుల రవి శుక్రవారం తెలిపారు. ఆసక్తి కలవారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. గతంలో ఎంపిక కాబడి సబ్సిడీ మంజూరు కానీ వారు కూడా దరఖాస్తు చేసు కోవచ్చని అన్నారు. యూనిట్ వ్యయం మొత్తం రూ.2లక్షలు, సబ్సిడీ (70 శాతం) రూ.1,40వేలు, బ్యాంకు లోన్(30 శాతం) రూ.60 వేలు చెల్లిస్తారని అన్నారు. సంబంధిత ఎస్సి అభ్యర్థి స్థానికుడై ఉండాలని, వలస వెళ్లకూడదని, ఆఫ్ లైన్ ధరఖాస్తుల తో పాటు గతంలో ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసు కున్న వారికి కుడా అవకాశం ఉందన్నారు. వయోపరిమితి 50 సంవత్సరాలు, కుటుంబ సభ్యులలో ఒకరు మాత్రమే ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులన్నారు. అభ్యర్థి గత 5 సంవ త్సరాలలో ఎస్సి కార్పోరేషన్ నుండి ఏ ఇతర ఆర్థిక సహాయాన్ని పొంది ఉండకూడదన్నారు. పాడిగేదెల మేత పెంపకం కోసం 10 గుంటలకు తక్కువ కాకుండా సాగు భూమి కలిగి ఉండాలన్నారు. లబ్ధిదారుడు పాలను విజయ డెయిరీ అథారిటీకి మాత్రమే విక్రయించాలన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, కొత్త కులం, ఆదాయ ధ వీకరణ పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. వార్షిక ఆదాయం రూ,1,50,000 కంటే మించి ఉండకూడదని చెప్పారు. భూమి కోల్పోయిన వారికి ఆధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సంబంధిత లబ్దిదారులు స్థానిక ఎంపీడీవోలను ఈనెల 30 లోపు సంప్రదించొచ్చని అన్నారు.

19న మహా పడిపూజోత్సవం

అయ్యప్ప భక్తమండలి గౌరవ అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు అయ్యప్ప భక్తి మండలి ఆధ్వర్యంలో ఈ నెల19 న మహా పడిపూజోత్సవ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు భక్త మండలి అయ్యప్ప భక్తమండలి గౌరవ అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు అయ్యప్ప భక్తమండలి అయ్యప్ప భక్తమండలి అధ్యక్షుడు భూక్య రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్త మండాలి స్వాముల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ ములుగు రామాలయం ప్రాంగణంలో పడి పూజోత్సవం అంగరంగ వైభవంగా గురు స్వామి, హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు నర్సంపేట కరముల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పూజ అనంతొర మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మలధారణ అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు అయ్యప్ప భక్తమండలి గౌరవ అధ్యక్షుడు సల్వాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పడాల ఓంకార్ గురు స్వామి, కోయిల కవి రాజు గురుస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల విగ్నేశ్వరచారి గురు స్వామి, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి స్వామి ,కోశాధికారి సాని కొమ్ము శ్రీనాథ్ రెడ్డి గురుస్వామి, బత్తుల సురేందర్ గురుస్వామి, కాగితపు చెందేర్ గురుస్వామి, కార్యదర్శి కొత్త సురేందర్ స్వామి, కొండి రవీందర్ స్వామి బైకని కుమార్ స్వామి, రాకేష్ యాదవ్ రవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య పద్మ దంపతుల కుమారుడు శివకుమాం- రేణుక రిసెప్షన్ శుక్రవారం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల ఉపాధ్యక్షుడు మోత రాజమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమరయ్య, మాజీ ఉప సర్పంచ్ కూర వెంకట్ రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపేల్లి కిరణ్ రావు, కనుమరుల సంపత్, దొంతుల శ్రీనివాస్, గాదం సురేష్, అజయ్ సింహారెడ్డి, ప్రవీణ్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విత్తన ఎంపికలో జాగ్రత్త !

నారుమడి చదును చేసే పనిలో రైతుల నిమగ్నం

డిసెంబర్ 15 వరకు నార్లు పోసేందుకు అనుకూలం

ప్రతి ఏటా డీలర్ల మాయలో పడి నష్టపోతున్న రైతులు

మండలంలో 8,567 ఎకరాల్లో సాగు అంచనా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఖరీఫ్ కోతలు దగ్గరపడి,రబి పంటలకు నారుమడులు చదును చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అయితే విత్తన ఎంపికలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తే వివాదాలు ఉండవని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఈ రబి సీజన్లో రైతులు ఎక్కువగా సన్నాల వైపే మొగ్గుచూపుతున్నారు.డిసెంబర్ 15 లోపు నారు మడులు పోసుకుంటే దిగుబడి ఎక్కువగా వచ్చె అవకాశం ఉందని చెబుతున్నారు. రబి సీజన్లో 8,567 ఎకరాల్లో పంటలు సాగు చేయునట్లుగా వ్యవసాయ శాఖ అంచనా వేసింది.



కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లు తప్పని సరిగా ఒప్పంద పత్రాన్ని రైతులకివ్వాలి. వారివ్వకుంటే రైతులే తీసుకోవాలి.విత్తనం తీసుకునేప్పుడు గుర్తింపున్న కంపెనేనా లేదా చూడాలి. నేరుగా రైతుల ఖాతాలో జమ చేసే కంపెనీలను ఎంచుకుంటే మంచిది. ఎక్కువగా దిగుబడి వచ్చే విత్తనాన్ని మాత్రమే ఎంచుకోవాలి. కంపెనీలు నమ్మబలికినా మీకు నచ్చితేనే సాగు చేయాలి. కంపెనీలిచ్చే విత్తన వివరాలు, రశీదులను రైతులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలి. విత్తన గుణగణాలు, వాతావరణ పరిస్థి తులు, ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి విత్తనం ఎం పిక చేసుకోవాలి.

> **మంచి విత్తనం ఎంపిక చేసుకోవాలి**
>
> హైబ్రిడ్ సాగు చేసే రైతులు కంపెనీలతో ఒప్పంద పత్రం చేసుకుంటే మంచిది. ఒకవేళ పంట దిగు బడి రాకుంటే ఫిర్యాదు చేసే అవకాశముంటుంది. ఎక్కువ మంది రైతులు ఎలాంటి పత్రాలు లేకుండానే సాగు చేసి కంపెనీలు డబ్బులివ్వలేని పరిస్థితుల్లో మా దగ్గరకొస్తున్నారు. మంచి విత్తనాన్ని మాత్రమే రైతులు ఎంపిక చేసుకోవాలి.
>
> - శ్రీజ, మండల వ్యవసాయ అధికారి

కంపెనీ లిఖితపూర్వకంగా ఏర్పరుచుకున్న ఒప్పంద పత్రాన్ని జాగ్రత్తగా పెట్టుకోవాలి.దిగుబడి రాకుంటే న్యాయపోరాటం చేయడానికి వీలుంటుంది.డీలర్లు ఆయా ప్రాంతాల కనువైన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలి.

నేడు ములుగు జిల్లా కోర్టులో

జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్య చంద్రకళ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కోర్టులో నేడు(శనివారం) ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామనీ, కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్విపి సూర్య చంద్ర కళ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్ శుక్రవారం తెలిపారు. రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదా కేసులు, తదితర రాజీపడదగు కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు వారి కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపర్చి రాజీ కుదుర్చుకోవాలని అన్నారు. రాజీపడదగు కక్షిదారులు తమ తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఇప్పటివరకు ములుగు జిల్లా వ్యాప్తంగా మొత్తం 715 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. వీటిలో 715 కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటిలో క్రిమినల్ -137, ఎన్ఐ యాక్ట్ -05, ఎంఎసిటి.-28, వివాహ సంబంధిత -09, అదర్ సివిల్ -65, ఈ పెట్టి కేసులు -35, ట్రాఫిక్ చాలాన్ కేసులు 82, డిజాస్టర్ మేనేజమెంట్ యాక్ట్ 354 కేసులు, అలాగే ప్రి-లిటిగేషన్ బ్యాంకు, బీయస్ఎన్ఎల్-624, జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు 3 బెంచీలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో వివిధ జిల్లాల పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదుల పాత్ర, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర వెలకట్టలేనిదన్నారు. న్యాయ సహాయం కోసం న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందొచ్చని తెలిపారు.